PDF Compressor Free Version

Licensed to post without Prepayment No. J/Nellore/003/12-14 R.N.I.No.25359/74 - PLG/NL/9-10/03 నెల్లూరు, 26.07.2013, శుక్రవారం సంపుటి : 33 సంచిక : 08 పేజీలు : 12, వెల : ₹ 4




# లాయర్

వ్యవస్థాపకులు : తుంగా రాజగోపాలరెడ్డి సంగ్రాహకులు : తుంగా శివప్రభాత్‌రెడ్డి www.lawyerteluguweekly.com



# చీలిస్తే... చీరేస్తాం!

• 'రాజీ'లేని పోరాటం దిశగా సీమాంధ్ర మంత్రులు • రాజీనామాలకు శ్రీకారం చుట్టిన వైకాపా ఎమ్మెల్యేలు • ఆ బాటలో మరికొంతమంది

కాంగ్రెస్ అధిష్ఠానానికి రాచపుండులా మారిన తెలంగాణ సమస్యకు త్వరలోనే తెరదించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. సమైక్యంగా ఈ రాష్ట్రాన్ని వుంచే పరిస్థితులు లేవని కాంగ్రెస్ అధిష్ఠానం గ్రహించింది. సమైక్యంగా వుంచినా రాజకీయంగా తమకు నష్టం తప్పితే లాభంలేదనే నిర్ణయానికి కూడా వచ్చింది. ఈ నేపథ్యంలో రాష్ట్రాన్ని చీల్చడం ద్వారా అటు తెలంగాణ సమస్యను పరిష్కరించామన్న ఖ్యాతిని తమ ఖాతాలో వేసుకోవడంతో పాటు ఇటు ఆ ప్రాంతంలో కొన్ని లోక్‌సభ సీట్లయినా సంపాదించుకోవచ్చుననేది కాంగ్రెస్‌పార్టీ ఎత్తుగడగా వుంది.

ప్రత్యేకతెలంగాణ ఇవ్వడానికి కేంద్రం సిద్ధంగా వుందన్నది ఢిల్లీ వర్గాల సమాచారం. బహుశా సిడబ్ల్యూసి భేటీలోనే ఒక నిర్ణయం వెలువడ వచ్చంటున్నారు. కాంగ్రెస్ అధిష్టానం తెలంగాణకు సానుకూలంగా ఆలోచిస్తుండబట్టే సీమాంధ్రకు చెందిన కేంద్రమంత్రులు, ఎంపీలను కూడా సమైక్యాంధ్ర విషయంలో మాట్లాడ కుండా నోరు మూయించింది. ఇంకోపక్క చూస్తే ప్రధాన ప్రతి పక్షం తెలుగుదేశం కూడా (మిగతా 10వ పేజీలో)



# ఏది నిజం

▶ ప్రతి పత్రికకూ ఓ రాజకీయపార్టీ
▶ వార్త వార్తకు ఎంతో వ్యత్యాసం
▶ ఎవరి లెక్కలు వారివే... అన్నీ కాకి లెక్కలే!


ఇప్పుడు ప్రతి రాజకీయపార్టీకి ఓ పత్రిక వుంది. అలాగే ఓ టెలివిజన్ ఛానెల్ కూడా వుంది. ఇవన్నీ కూడా ఆయా రాజకీయపార్టీల కరపత్రాలుగా, టీవీఛానెల్స్ అయితే పార్టీల ప్రచార బాకాలుగా ఉపయోగపడుతున్నాయి.

ఒకప్పుడు పత్రికలు నిజాలకు నిలువుటద్దంలా వుండేవి. వార్తలు మాత్రమే వుండేవి. ప్రతి వార్తలోనూ నిజం వుండేది. కాని ఇప్పుడు పత్రికలన్నీ కూడా దాదాపు ఏదో ఒక రాజకీయపార్టీకి కొమ్ముకాస్తూనే వున్నాయి. దీంతో ఏ పత్రిక వ్రాసేది నిజమో అర్థంకాక పాఠకులు జుట్టు పీక్కుంటున్నారు. నాలుగు ప్రధాన దినపత్రికలను చదివితే ఒక వార్త నాలుగు పేపర్లలోనూ నాలుగు విధాలుగా వుంటుంది. ఈ వార్తలు పాఠకులను పూర్తిగా గందరగోళానికి గురిచేస్తున్నాయి.

రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన తొలివిడత పంచాయితీ ఎన్నికల ఫలితాలను వెల్లడించడంలో ఈ పత్రికలు చూపిన స్వామిభక్తి మరీ ఎక్కువై పాఠకుల అయోమయాన్ని మరింతగా పెంచాయి. జగన్ పత్రిక 'సాక్షి' ఇచ్చిన లెక్కల ప్రకారం తొలివిడతలో (మిగతా 10వ పేజీలో)

## ఆత్మకూరులో సత్తా చూపించాడు

# అదిరిందయ్యా ఆనం



ఎన్నికలను ఏ విధంగా చేయాలనేది ఆనం సోదరుల నుండి నేర్చుకోవాలి. ఎన్నికలలో పోటీచేసే వారికి శిక్షణాశిబిరం లాంటివాళ్లు ఆనం సోదరులు. రాష్ట్రంలో ఓ పక్క కాంగ్రెస్ వ్యతిరేకత వుంది. ప్రజలలో జగన్ హవా వుంది. ఇంతటి ప్రతికూల పరిస్థితుల్లో కూడా మెజారిటీ పంచాయితీలలో తమ వారిని గెలిపించుకోవడం మంత్రి ఆనం రామనారాయణరెడ్డికే చెల్లింది.

(మిగతా 5వ పేజీలో)

## తొలివిడతలో...

# జంటకాంగ్రెస్‌ల మధ్య నువ్వా - నేనా

*తొలివిడత పంచాయితీ ఎన్నికలలో కాంగ్రెస్ - వైయస్సార్ కాంగ్రెస్‌లు నువ్వా-నేనా అన్నట్లు పోటీపడగా తెలుగుదేశం మాత్రం మూడోస్థానంలో నిలిచింది.*

తొలిదశలో ఆత్మకూరు, ఉదయగిరి, కావలి నియోజకవర్గాలలో పూర్తిగా వెంకటగిరి నియోజకవర్గంలో కలువాయి మండలంలో పంచాయితీలకు ఎన్నికలు జరిగాయి. ఆత్మకూరు నియోజకవర్గానికి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా ఆనం రామనారాయణరెడ్డి, ఉదయగిరి నియోజకవర్గానికి వైకాపా ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, కావలికి తెలుగుదేశం ఎమ్మెల్యే బీద మస్తాన్‌రావులు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వీళ్ల ముగ్గురు కూడా తమతమ నియోజకవర్గాలలో తమ మద్దతుదారులనే ఎక్కువగా గెలిపించుకోగలిగారు. తొలివిడతలో కాంగ్రెస్-వైకాపాలు గట్టిగా పోటీపడ్డాయి. వైకాపా 94 స్థానాలతో మొదటి స్థానంలో నిలవగా కాంగ్రెస్ 92స్థానాలతో రెండోస్థానంలో వుంది. తెలుగుదేశంకు 75స్థానాలు మాత్రమే దక్కాయి. మిగిలిన రెండు విడతల్లో ఏ పార్టీ సత్తా ఏంటో చూడాలి!





పూర్తికావచ్చిన రిజర్వేషన్ల తంతు

అభ్యర్థుల ఎంపికకు కసరత్తు

కార్పో ఫైట్‌కు



# సిద్ధమవుతున్న నేతలు

**2014 అసెంబ్లీ ఎన్నికలకు ముందు సెమీఫైనల్స్‌గా భావించే మున్సిపల్ ఎన్నికలకు మూడు ప్రధాన రాజకీయపార్టీలు సిద్ధమవుతున్నాయి. సొసైటీ, పంచాయితీ ఎన్నికలలో పార్టీల ప్రభావం వుండదు. కాని మున్సిపల్ ఎన్నికలు మాత్రం రాజకీయపార్టీల గుర్తులు మీదే జరుగుతాయి. కాబట్టి ప్రజలలో ఏ పార్టీ ప్రభావం ఎంతుందనేది తేలిపోతుంది.**

నెల్లూరు నగరపాలక సంస్థ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల ప్రక్రియ శరవేగంగా జరుగుతుంది. ఈ ప్రక్రియలో ప్రధానమైన డివిజన్‌ల రిజర్వేషన్‌లు దాదాపు ఒక కొలిక్కివచ్చినట్లుగా కనిపిస్తుంది. 2005లో తొలిసారిగా నెల్లూరు కార్పొరేషన్‌కు ఎన్నికలు జరిగాయి. అప్పుడు ఇండిపెండెంట్ కార్పొరేటర్ల మద్దతుతో కాంగ్రెస్‌పార్టీ మేయర్ స్థానాన్ని కైవసం చేసుకోవడం జరిగింది. తొలిసారి మేయర్ సీటును ఓసి మహిళకు కేటాయించారు. తొలుత పులిమి శైలజ, ఆ తర్వాత భానుశ్రీలు మేయర్‌లు కావడం తెలిసిందే! ఈ దఫా మేయర్ సీటు ఏ కేటగిరికి పోతుందో ఇంకా తేల్చలేదు.

గతంలో 50డివిజన్‌లు వుండగా, రూరల్‌లోని కొన్ని పంచాయితీలను కార్పొరేషన్‌లో విలీనం చేయడంతో మరో 4డివిజన్‌లు పెరిగి 54డివిజన్‌లు అయ్యాయి. ఇప్పటివరకు మున్సిపల్ ఎన్నికలలో ముఖాముఖీ పోటీ వుంటూ వచ్చింది. కాని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్, తెలుగుదేశం, వైయస్సార్ కాంగ్రెస్‌ల మధ్య త్రిముఖ పోటీ నెలకొనబోతుంది. సొసైటీ, పంచాయితీ ఎన్నికలంటే (మిగతా 10వ పేజీలో)



## అభివృద్ధికి సూచికలా..?

# అవస్థలకు వేదికలా...?

▶ సిమెంట్‌రోడ్లతో తంటాలు

వందరూపాయలు ఖర్చుపెట్టి ఒక పని చేసామంటే ఆ పని నలుగురికీ ఉపయోగపడేటట్లుండాలి. ఒకవేళ ఉపయోగపడకపోయినా నష్టపరిచేటట్లు, ప్రజలకు అవస్థలు మిగిల్చేటట్లు మాత్రం ఉండకూడదు. నెల్లూరు నగరంలో విచ్చలవిడిగా వేస్తున్న సిమెంట్‌రోడ్లు భవిష్యత్‌లో ప్రజలకు అవస్థలు తెచ్చిపెడతాయేమో, వాహన దారులను అగచాట్లు పెడతాయేమోననిపిస్తుంది.

నగరంలో విస్తారంగా రోడ్ల నిర్మాణం జరుగుతుంది. జంట ఎమ్మెల్యేల కృషితో, ఆర్థికమంత్రిగా ఆనం రామనారాయణరెడ్డి సహకారంతో దండిగా నిధులొచ్చి అభివృద్ధి పనులు చేపట్టారు. అభినందించాల్సిందే! అయితే అవసరంలేని చోట్ల కూడా సిమెంట్‌రోడ్లు వేస్తుండడమే విమర్శలకు తావిస్తుంది. ఈ సిమెంట్‌రోడ్ల సంస్కృతిని ఎవరు ప్రవేశపెట్టారోగాని... ఈ రోడ్ల వల్ల పెద్దగా ఉపయోగం లేదని తెలిసినా నాయకులు వాటివైపే ఎందుకు మొగ్గు చూపుతున్నారో అర్థం కావడం లేదు.

సిమెంట్‌రోడ్ల కంటే తారురోడ్లతోనే ఊరు అందంగా కనిపిస్తుంది. వర్షపు నీళ్ళు భూమిలోకి ఇంకుతాయి. రోడ్లమీద ఎండాకాలంలో సెగ తగ్గుతుంది. ముఖ్యంగా నిర్వహణ సులభంగా వుంటుంది. రోడ్డు గుంతలు పడినా మళ్ళీ సులభంగా వేసేదానికి వీలవుతుంది. తారురోడ్డును తొందరగా కూడా వేస్తారు కాబట్టి ట్రాఫిక్ సమస్యలు వుండవు.

అదే సిమెంట్‌రోడ్డయితే ఎండాకాలంలో సెగ, వర్షాకాలంలో నీళ్లు ఇంకవు. ఒకసారి పగిలిందంటే దానిమీద ప్యాచ్‌లు వేయలేరు. పాడైపోయిన సిమెంట్‌రోడ్ల మీద వాహనాలలో పోవాలన్నా కష్టమే. రోడ్డును పూర్తిగా తొలగించి కొత్తగా మళ్ళీ రోడ్డు వేయాల్సిందే! ఇరుకు సందులలో, నీళ్లు ఎక్కువగా నిలిచే ప్రాంతాలలో, మళ్ళీ మళ్ళీ రోడ్లు వేయదానికి వీలులేని సందుల్లో సిమెంట్‌రోడ్లు వేయడంలో తప్పులేదు. కాని జిఎన్‌టి రోడ్డును సిమెంట్‌రోడ్డుగా మార్చాల్సిన అవసరమేముంది. ప్రతిరోజూ వేలాది వాహనాలు తిరిగే రోడ్డు ఇది. నెల్లూరులో ఎక్కడ డ్రైనేజీ లీకవుతుందో, ఎక్కడ మంచినీటి పైపులైన్ పగులుతుందో, ఎక్కడ టెలికం వైర్లు తెగుతాయో చెప్పలేని పరిస్థితి. వీటన్నింటికి కూడా సిమెంట్‌రోడ్లనే పగలగొట్టాలి. ఒకచోట రోడ్డును పగలగొట్టారంటే ఇక ప్యాచ్ వేయడం కష్టం. నగరంలో చాలావీధుల్లో పాడైన సిమెంట్‌రోడ్ల మీదే మళ్ళీ సిమెంట్‌రోడ్లు వేసారు. ఇలా కోట్లాదిరూపాయలు సిమెంట్, కంకర పాలయ్యాయి. సిమెంట్‌రోడ్ల బదులు తారురోడ్లే నగరానికి అందం తెస్తాయని పాలకులు గ్రహించాలి.

పడని ఓటు...

# తప్పని భంగపాటు



▶ మేకపాటి సోదరులకు మాడు పగిలింది

▶ సొంత గ్రామంలోనే ఓటమి ఎదురైంది



వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీకి రాష్ట్రంలో జగన్ తర్వాత అంతటి నాయకులమని చెప్పుకుంటున్న మేకపాటి సోదరులకు పంచాయితీ ఎన్నికలలో మాడు పగిలింది. ఉట్టికెక్కలేనమ్మ స్వర్గానికి నిచ్చెన వేసిందన్నట్లుగా వీళ్లు జిల్లా పార్టీ మొత్తం పెత్తనాన్ని తమ చేతుల్లోకి తీసుకోవాలనుకుంటుంటే, సొంత ఊరిలో ఓటర్లే వారికి పెద్ద షాకిచ్చారు. తొలివిడత జరిగిన పంచాయితీ ఎన్నికలలో వీరి స్వగ్రామం బ్రాహ్మణపల్లి కూడా వుంది. మేకపాటి సోదరులు రాజకీయాలలోకి అడుగుపెట్టాక తొలిసారిగా ఈ పంచాయితీలో ఓడిపోయారు. ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థి కన్నపురెడ్డి అమర్‌నాథ్‌రెడ్డి 198ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. మేకపాటి సోదరులు తమ మేనల్లుడు బిజివేముల సురేంద్రరెడ్డినే ఇక్కడ రంగంలో దించారు. అయినా ఓటమిని తప్పించుకోలేకపోయారు. మూడుదశాబ్దాల రాజకీయ చరిత్రలో వారికిది తీరని పరాభవం. గత 3దశాబ్దాలుగా మేకపాటి సోదరులు ఎవరిని నిర్ణయిస్తే వాళ్లే సర్పంచ్‌లు. దాదాపు ఈ పంచాయితీ అన్ని ఎన్నికలలోనూ ఏకగ్రీవమే అవుతూ వచ్చింది.

కాని ఈ ఎన్నికలలో అది సాధ్యం కాలేదు. మేకపాటి సోదరులకు చెక్ పెట్టడానికి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఇక్కడ కత్తిలాంటి అభ్యర్థి కన్నపురెడ్డి అమర్‌నాథ్‌రెడ్డిని రంగంలోకి దించారు. గ్రామంలో అమరనాథ్‌రెడ్డికి ఎంతో మంచిపేరుంది. నామినేషన్ల స్క్రూటినీలో కాంట్రాక్ట్ పనులు చేస్తున్నాడంటూ అధికారులు తొలుత అమరనాథ్‌రెడ్డి నామినేషన్‌ను తిరస్కరించారు. అయితే మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చక్రం తిప్పి ఆయన నామినేషన్ చెల్లుబాటయ్యేలా చేసి బరిలో నిలిపారు. అదే మేకపాటి సోదరుల పాలిట శాపంగా మారింది. ఈమధ్యే జరిగిన సొసైటీ ఎన్నికలలో సొంత మండలంలోని బూదవాడ, భీమవరం సొసైటీలను ఓడిపోయి పరువు పోగొట్టుకున్నారు. సొంత పంచాయితీ కూడా ఓడిపోతే ఇక పార్టీలో కూడా విలువ వుండదనుకున్నారు. మేకపాటి రాజమోహన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, గౌతంరెడ్డిలు గ్రామంలోనే తిష్టవేసారు. ఇళ్లిళ్లు తిరిగి తమ అభ్యర్థి సురేంద్రరెడ్డిని గెలిపించాలని కోరారు. ఓటర్లకు తాయిలాలు కూడా అందజేసినట్లు సమాచారం. కాని వారి విన్నపాలకు బ్రాహ్మణపల్లి ఓటర్ల మనసు కరగలేదు. అమర్‌నాథ్‌రెడ్డికే ఓటేసారు. మేకపాటి బ్రదర్స్‌ను భంగపాటుకు గురిచేసారు.

కొరవడుతున్న చైతన్యం

# తగ్గుతున్న రక్తదానం





ఆసుపత్రుల్లో పడిపోతున్న రక్త నిల్వలు

వేల యూనిట్ల నుండి పదుల యూనిట్లకు

*నెల్లూరుజిల్లాలోని రక్తనిధి కేంద్రాల్లో రక్తనిల్వలు పడిపోయాయి. సకాలంలో బాధితులకు రక్తం అందించలేని దయనీయస్థితి. రక్తనిధి కేంద్రాలకు భారీగా నిధులు వెచ్చిస్తున్న ప్రయోజనం మాత్రం శూన్యం. ఫలితంగా ఎంతో మంది బాధితులు ప్రాణాలు పోగొట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.*

నెల్లూరుజిల్లాలో ప్రధాన రక్తనిధి కేంద్రాలు రెండున్నాయి. నెల్లూరు నగరంలోని ఇండియన్ రెడ్‌క్రాస్ సంస్థ, దొడ్ల సుబ్బారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తనిధి కేంద్రాలున్నాయి. ఇదికాక కావలి,ఉదయగిరి, సూళ్ళూరుపేట ప్రాంతాల్లో రక్తనిధి కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటుచేసింది. రెడ్‌క్రాస్ రక్తనిధి కేంద్రంలో మూడువేల యూనిట్లు, ప్రభుత్వ ఆసుపత్రిలో 1500 యూనిట్ల వరకు నిల్వచేసుకొనే వెసులుబాటు వుంది. రెడ్‌క్రాస్‌లో ప్రస్తుతం అవసరానికి తగ్గట్టుగా రక్తనిల్వలు లేవు. రెడ్‌క్రాస్ సంస్థ స్వచ్ఛందంగా రక్తదాన శిబిరాలను నిర్వహించి రక్తాన్ని సేకరిస్తుంటారు. మరో వైపు స్వచ్ఛంద సంస్థలు, పలువురు వ్యక్తిగతంగా రక్తదానం చేస్తుంటారు. ఈ విధంగా రెడ్‌క్రాస్ సంస్థ ప్రతి సంవత్సరం 25వేల యూనిట్లు సేకరిస్తుంటారు. కాని ఇవి ఏ మాత్రం సరిపోవడం లేదు. రెడ్‌క్రాస్ కేంద్రానికి ప్రతిరోజు దాదాపు 250మందికి పైగా రక్తం యూనిట్ల కోసం వస్తుంటారు. కాని అవసరమైన నిల్వలు లేకపోవడంతో చాలా మందిని తిప్పిపంపాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. నెల్లూరు నగరంలోని దొడ్ల సుబ్బారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి రక్తనిధి పూర్వ వైభవాన్ని కోల్పోయింది. గతంలో ఎవరికి రక్తం అవసరమైనా వెంటనే ప్రభుత్వాసుపత్రికి వచ్చి తీసుకెళ్ళేవారు. జిల్లా పెద్దాసుపత్రి కాబట్టి వివిధ ప్రాంతాల్లో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారిని మొదటగా ఇక్కడికే తీసుకొస్తారు. రక్త నిల్వలు అవసరాలను గుర్తించిన కొందరు వ్యక్తులు 60ఏళ్ళ కిందటే పాతపెద్దాసుపత్రిలో రోటరీక్లబ్ ఆధ్వర్యంలో రక్తనిధి కేంద్రాన్ని ఏర్పాటుచేసారు. ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రిలోని రక్తనిధి కేంద్రంలో నిల్వలు పడిపోయాయి. 1500యూనిట్ల సామర్థ్యంగల ఈ కేంద్రం పదుల సంఖ్యకు పడిపోయింది. రక్తనిధి కేంద్రం గురించి ఎవరూ పట్టించుకోకపోవడంతో పరిస్థితి దయనీయంగా మారింది. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ నిర్వహణకు ప్రతినెలా 4 లక్షలకు పైగా వెచ్చిస్తున్నారు. ఈ కేంద్రం ద్వారా ఏర్పాటుచేస్తున్న రక్తదాన శిబిరాల్లో, వైద్య పరికరాలు, రక్తనిల్వలకు అవసరమైన పరికరాలకు ఈ నిధులను ఖర్చుచేయాల్సి వుంది. అలాగే పెద్దాసుపత్రి రక్తనిధి కేంద్రానికి 2.50లక్షలకు పైగా కేటాయిస్తున్నారు. అయినా ఎక్కడా రక్తదాన శిబిరాలు ఏర్పాటుచేసిన దాఖలాలులేవు. పరికరాలు కొనుగోలు చేసిన పరిస్థితి కనపడటంలేదు. కాని నిధులు మాత్రం ఖర్చయిపోతున్నాయి. నెల్లూరుజిల్లాలో ప్రతినిత్యం ఏదో ఒక ప్రాంతంలో రోడ్డు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. (మిగతా 10వ పేజీలో)

PDF Compressor Free Version



### ప్రశాంతంగా వుండే ప్రాంతంలో...

# నివాసాల మధ్య 'శ్రీనివాస వైన్స్'




నెల్లూరు నగరంలో మాగుంట లే అవుట్‌కు ఓ ప్రత్యేక గుర్తింపు వుంది. హైదరాబాద్‌లో జూబ్లీహిల్స్ ఏరియా ఎలాంటిదో, నెల్లూరులో మాగుంట లే అవుట్ అలాంటిది. నగరం నిండా వైన్‌షాపులు, బార్లు వున్నా ఇప్పటివరకు మాగుంట లేఅవుట్‌కు అవి రాకుండా అడ్డుకుంటూ వచ్చారు.

కాని ఆదాయమే పరమావధిగా భావించే ఎక్సైజ్‌శాఖ వాళ్లు మాగుంట లేఅవుట్‌కు కూడా సారాకొట్టు భాగ్యాన్ని కల్పించారు. మినీబైపాస్‌ను ఆనుకుని కింగ్స్‌కోర్టు అవెన్యూలో అత్యంత అందంగా నిర్మిస్తున్న పెద్ద భవంతుల మధ్యన 'శ్రీనివాస వైన్స్' పేరుతో ఈమధ్యే సారా కొట్టును తెరిచారు. ఈ వైన్‌షాపు వల్ల ఇక ఇక్కడ కూడా గలీజు అవుతుంది. మాస్ కట్టంతా ఇక్కడ చేరి మందు తాగి గబ్బు పట్టిస్తుంది. ఈ వైన్‌షాపును ఇక్కడ నుండి ఎత్తేయించాలని స్థానికులు గట్టిగా కోరుతున్నారు.

# నెల్లూరు సిటీలో ఇక ఆర్టీసీ పరుగులు

నెల్లూరు నగరంలో ఆర్టీసీ సిటీ బస్సులు నడపనున్నట్లు ఏపీయస్ ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ ఏకే ఖాన్ ప్రకటించారు. సోమవారం నెల్లూరులో నెల్లూరు, ఒంగోలు, తిరుపతి జోన్‌ల అధికారులతో సమావేశమయ్యారు. తీవ్రనష్టాల్లో ఉన్న జోన్లను ఆదాయ మార్గంలో నడిపేందుకు తగుసూచనలు సలహాలు ఇచ్చారు. అనంతరం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ జేఎన్‌యుఆర్‌ఎం క్రింద రాష్ట్రంలో 18నగరాలు, పట్టణాలు ఎంపికయ్యామని, ఈ ప్రాజెక్టు కింద సిటీబస్సులను తిప్పనున్నామన్నారు. మొదటి విడతలో కొన్ని నగరాల్లో నడుపుతున్నామని, రెండవ విడతలో నెల్లూరు నగరాన్ని ఎంపికచేసి 50సిటీబస్సులు కేటాయించినట్లు తెలిపారు. నెల్లూరుజోన్‌లో 1000నుంచి 1500మంది కాంట్రాక్టు డ్రైవర్లను క్రమబద్ధీకరించనున్నట్లు తెలిపారు. నెల్లూరుజోన్‌కు త్వరలో 200కొత్త బస్సులు వస్తాయని, అందులో 150బస్సులు పాతవాటి స్థానంలో తిప్పుతామని, మరో 50బస్సులను ఇప్పటి వరకు ఆర్టీసీ బస్సులో వెళ్లని గ్రామాలను ఎంపికచేసి ఓఆర్ పెరిగేందుకు అవకాశం ఉన్న గ్రామాలకు కేటాయిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని ఆరుజోన్లలో నెల్లూరుజోన్ భారీనష్టాల్లో ఉందన్నారు. ఈ నష్టాలను అధిగమించేందుకు అంతా కష్టపడి పనిచేయాలని కోరారు. జోన్‌లోని ఆర్టీసీ ఖాళీస్థలాలు, కమర్షియల్ స్థలాలు లీజులకు ఇవ్వడం ద్వారా ఆదాయాన్ని సమకూర్చుకొనే దిశగా ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 100నుంచి 150కొత్తబస్టాండ్లు ఏర్పాటుచేయనున్నామని, అందులో భాగంగా నెల్లూరులో మూడు బస్టాండ్లు ఏర్పాటుకు ప్రణాళికలు తయారుచేశామన్నారు. రాష్ట్రంలో 50శాతం మంది ప్రజలు ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణం చేస్తుంటారని వారికి మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో నెల్లూరు, ఒంగోలు, తిరుపతి ఈడీ సూర్యచంద్రరావు, తిరుపతి, ఒంగోలు, నెల్లూరు ఆర్‌ఎంలు నాగశివుడు, మహేశ్వరరావు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కస్తూరిదేవిలో ఆర్.యల్.రెడ్డి జయంతి

జూలై18వ తేదీ ఆర్.యల్.రెడ్డి జయంతిని నెల్లూరులోని శ్రీ కస్తూరిదేవి విద్యాలయ ప్రాంగణంలో జరిపారు. సంస్థ సెక్రటరీ మరియు కరస్పాండెంట్ జె.వి.రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాజీవ్ విద్యామిషన్ ప్రత్యేకఅధికారి కోదండరామిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. దానగుణంలో ఎందరికో ఆదర్శంగా నిలచిన ఆర్.యల్.రెడ్డి వంటి ప్రముఖులను నేటితరం వారు గుర్తుంచుకుని వారిని స్మరించుకున్నప్పుడే వాళ్లు చేపట్టిన కార్యక్రమాలకు సార్థకత లభిస్తుందని, ఎంతోమంది వదాన్యులు నెల్లూరుజిల్లాలో అనేక గొప్ప సేవాకార్యక్రమాలను నిర్వహించి కోట్ల రూపాయల ఆస్తులను ప్రజాప్రయోజనాల కోసం దానం చేశారని కోదండరామిరెడ్డి అన్నారు. వాళ్లను స్ఫూర్తిగా తీసుకోవలసిన అవసరం ఎంతైనా వుందన్నారు. కార్యక్రమంలో ప్రసంగించిన జె.వి.రెడ్డి నెల్లూరు నగరంలో ఎన్నో గొప్ప సంస్థలకు నాటితరం పెద్దలు తమ చేయూతనందించారని, వాటిలో భాగంగా ఏర్పడిన శ్రీకస్తూరిదేవి విద్యాలయం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు.

ఈ సందర్భంగా పాఠశాలలో ప్రతి తరగతిలో మొదటి, ద్వితీయ స్థానాలను పొందిన 12మంది విద్యార్థినులకు నగదు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని వనజ, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

# రైతుల సహకారంతోనే చక్కెర కర్మాగారం అభివృద్ధి

కోవూరు చక్కెర కర్మాగారం అభివృద్ధి బాటలో పయనించాలంటే రైతుల సహకారం తప్పనిసరని చక్కెర కర్మాగార ఛైర్మెన్, జిల్లా కలెక్టర్ శ్రీకాంత్ అన్నారు. బుధవారం కోవూరు షుగర్ ఫ్యాక్టరీని ఆకస్మికంగా తనిఖీచేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ కొంతసేపు రైతులు, పలు యూనియన్ నాయకులతో మాట్లాడారు. 2012-13సీజన్‌లో కర్మాగారానికి ఎలాంటి నష్టంలేదని, పూర్తిస్థాయిలో ఆదాయం వచ్చిందని రైతులు, నాయకులు తెలిపారు. రైతుల ద్వారా కర్మాగారానికి టన్నుకు 2010వచ్చిందని కాని యాజమాన్యం రైతులకు 1700ఇచ్చేందుకు వెనకడుగు వేస్తోందన్నారు. క్రషింగ్ పూర్తయి ఐదునెలలు గడిచినా కర్మాగార కార్మికులకు జీతాలు ఇవ్వడంలేదని కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. కలెక్టర్ స్పందిస్తూ కర్మాగారంలో ఏ చిన్న పనులు చేపట్టాలన్నా తప్పనిసరిగా రైతుల భాగస్వామ్యం ఉండాలన్నారు. కర్మాగారంలో ఖర్చులను తగ్గించుకుని మంచి భవిష్యత్తు ఉండేలా చూసుకోవాలన్నారు. ఈ సీజన్‌లో కర్మాగారంలో ఉత్పత్తి అయ్యే చక్కెరను సకాలంలో అమ్మి తద్వారా వచ్చే నగదుతో రైతుల బకాయిలు కార్మికుల జీతభత్యాలు ఇచ్చి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ అలఘువర్షిణి, కర్మాగార ఎండి సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

● బాలార్క గురుపౌర్ణమి కానుక

# ఓం సాయి శ్రీ సాయి జయ జయ సాయి




జూలై 22వ తేదీ సోమవారం గురుపౌర్ణమి సందర్భంగా ప్రముఖ శాస్త్రీయ సంగీత విద్వాంసురాలు శ్రీమతి బాలార్క "ఓం సాయి శ్రీ సాయి జయ జయ సాయి" పేరుతో సాయి సంకీర్తనా కార్యక్రమాన్ని తన శిష్యబృందంతో నెల్లూరు టౌన్‌హాల్లో నిర్వహించారు. ప్రతి ముఖ్యపండగకీ ఆమె ఏర్పాటు చేస్తున్న "సంగీత" కార్యక్రమాలలో భాగంగా జరిగిన ఈ వేడుకలో అధికసంఖ్యలో సాయిభక్తులు, సంగీతప్రియులు పాల్గొని తరించారు.

### రెవెన్యూ, రిజిస్ట్రేషన్ విభాగాల...

# "తుగ్లక్ చర్య"

## వెంకయ్యనాయుడి ఇల్లు ప్రభుత్వ స్థలమంటూ రికార్డుల్లో నమోదు

*రౌతు మెత్తనైతే గుర్రం మూడుకాళ్లమీద నడిచిందన్న సామెతలా మన పాలకుల అలసత్వంతో అధికారులు చేస్తున్న తప్పులు ప్రజలను నరకయాతనకు గురిచేస్తున్నాయి.*

స్థల రిజిస్ట్రేషన్లలో అవకతవకలు జరగకుండా చూడాలనే సంకల్పంతో ప్రభుత్వం ఏర్పాటుచేసిన "వెబ్‌ల్యాండ్" విధానాన్ని అమలు పరచడంలో రెవెన్యూ రిజిస్ట్రేషన్ విభాగాల అధికారులు వింత చేష్టలకు శ్రీకారం చుట్టారు. ఈ రెండు విభాగాల మధ్య లోపించిన సమన్వయం కారణంగా దశాబ్దాల క్రితం కొనుక్కుని ఇళ్లు నిర్మించుకుని జీవిస్తున్న గృహస్తులు ఇప్పుడు కల్లోలం చెందుతున్నారు.

జిల్లాలో వున్న ప్రభుత్వ స్థలాలన్నీ గుర్తించి వాటిని "వెబ్‌ల్యాండ్"తో అనుసంధానం చేసి ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం కాకుండా చూడాలన్న ఉద్దేశ్యంతో చేపట్టిన గుర్తింపు ప్రక్రియ ఇప్పుడు చాలామంది కొంప ముంచుతోంది. ఆ కొంప మునిగే వారిలో భారతీయ జనతాపార్టీ జాతీయ నాయకులు వెంకయ్యనాయుడి కుమారుడు హర్షవర్ధన్ కూడా వున్నాడు.

ప్రభుత్వం నుండి పట్టాపొంది పక్కాగా ఇళ్లు కట్టుకున్న జర్నలిస్టుకాలని, పోలీస్‌కాలని, జడ్జీకాలని, రెవెన్యూకాలని, హౌసింగ్‌బోర్డు, మిలటరీకాలనీలతో పాటు రుత్విక్‌ఎన్‌క్లేవ్(పాత స్పిన్నింగ్‌మిల్లు స్థలం) కూడా ప్రభుత్వానిదే అని మార్క్‌చేసి అక్కడ రిజిస్ట్రేషన్లు చేయరాదంటూ బ్లాక్‌లిస్ట్ చేసేసారీ ప్రభుత్వ ప్రబుద్ధులు. ప్రభుత్వమే వీటిలో కొన్నింటిని వేలంద్వారా మరికొన్నింటిని జీవోల ద్వారా అక్కడ నివాసం వున్నవారికి ఎప్పుడో ఇచ్చేసిందన్న పచ్చి వాస్తవాలని కూడా తెలుసుకోకుండా నెల్లూరు నగరంలో పైన పేర్కొన్న కొన్ని ప్రాంతాలతో పాటు ఇంకా అనేక కాలనీలను రెడ్‌మార్క్ చేసేసి చేతులు దులుపుకున్నారు.

ప్రభుత్వం ఎంతో దూరదృష్టితో చేపట్టిన "వెబ్‌ల్యాండ్" కార్యక్రమాన్ని అవగాహనాలోపంతో అవహేళన చేసిన ఉదంతాన్ని కొంతమంది డాక్యుమెంట్‌రైటర్లు, స్టాంప్‌వెండర్‌లు నెల్లూరు నగర, రూరల్ శాసనసభ్యులతో పాటు జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, అడిషనల్ జాయింట్‌కలెక్టర్, డిఆర్‌ఓ, డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్‌ల దృష్టికి తీసుకువచ్చారు.


అత్యుత్సాహంతో అధికారులు చేసిన ఈ తప్పుల కారణంగా గత వారంరోజులుగా నెల్లూరులోని రిజిస్ట్రార్ కార్యాలయాలన్నీ అయోమయంలో పడిపోయి ఎక్కడికక్కడ రిజిస్ట్రేషన్లన్నీ ఆగిపోయాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

ఇప్పటికైనా ఈ చర్యలకు కారణమైన మేధావులు మేల్కొని వెంటనే చేసిన తప్పును సరిదిద్దుకుంటే రిజిస్ట్రేషన్లు సజావుగా జరిగిపోతాయి. "వెబ్‌ల్యాండ్" గబ్బుల్యాండ్‌గా మారకుండా సక్రమంగా వాడుకుంటే ప్రజలకు బాగా ఉపయోగం వుంటుంది. నెల్లూరు తహశీల్దారు వెంటనే మేల్కొని వి.ఆర్.ఓలని, రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బందిని సమన్వయపరచి ఈ లెక్కలు మార్చకపోతే తిప్పలే!



PDF Compressor Free Version






## జగన్‌ను అడ్డుకోలేరు

సుప్రీంకోర్టు కొత్త చట్టం ప్రకారం జగన్‌ను ఎన్నికలలో పోటీకి అనర్హుడిగా ప్రకటించినా రాష్ట్ర ప్రజలు ఆయన కుటుంబసభ్యులను గెలిపించేటట్లున్నారు. ప్రజల మనోభిష్టానికి ఇది నిదర్శనం. తెలుగుదేశం కొంత మెరుగైందని సర్వేలు చెబుతున్నప్పటికీ ఆ పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థులు కరువయ్యారు. కాంగ్రెస్, తెలుగుదేశంలు కలిసినా వైఎస్సార్‌సీపీ సీట్లు కూడా వచ్చేటట్లు లేవు.

వాస్తు రామచంద్ర, నెల్లూరు.

## కొత్తూరు పంచాయితీకి పరిగణించాలి

జిల్లాలో నెల్లూరు తర్వాత పెద్ద ప్రాంతంగా కొత్తూరుకు ప్రత్యేకత వుంది. కొత్తూరులో మేధావులు న్నారు. 60వేల క్రితమే కొత్తూరు ఎంతో అభివృద్ధి చెందిన ప్రాంతం. షుగర్ ఫ్యాక్టరీ, ధర్మల్ కేంద్రాలు వెలిసాయి. పడుగుపాడు పెద్ద రైల్వే స్టేషన్‌గా వుంది. నెల్లూరుకు అతి సమీపంలో వుంది ఈ ఊరు. నెల్లూరుకు దూరంగా వుండే కనుపర్తిపాడు, నారాయణరెడ్డిపేట, పొట్టేపాలెంలను కూడా నెల్లూరు కార్పొరేషన్‌లో కలిపారు. అలాంటప్పుడు కొత్తూరును కూడా కలిపుంటే సరిపోయేది.

ఎన్.రామచంద్రారెడ్డి, చెన్నై.

## అనుసంధానాల అవసరం

ఓ పక్క గోదావరికి వరదలొచ్చి లక్షల క్యూసెక్కుల నీరు సముద్రం పాలవుతుంటే, మరోపక్క కృష్ణానదికి నీళ్లు లేక రిజర్వాయర్‌లు వెలవెలబోతున్నాయి. మాజీప్రధాని వాజ్‌పేయి నదుల అనుసంధానం గురించి ఆలోచించినా ఆచరణలో పెట్టలేకపోయారు. నదుల అనుసంధానం ప్రాజెక్టుల గురించి పాలకులు ఆలోచిస్తే ప్రజలకు శాశ్వతంగా ఉపయోగపడతాయి. అయినా మన పాలకులకు ప్రజలకు మంచి చేసే వాటికంటే వారికి మంచి చేసే పనులే ఎక్కువగా చేస్తుంటారు. ఓటెత్తుకొని పంచుకునేందుకు వాళ్ల అధికారం పరిమితమై వెలగబెడతారు.

ఎ.నాగిరెడ్డి, జలదంకి.


## 'ప్రభా'తం

రాష్ట్ర విభజన అన్నదమ్ములు ఆస్తి పంచుకున్నంత సులభం కాదు. నాయకులు సీట్లు పంచుకున్నంత ఈజీ కాదు. పార్టీలు పదవుల పందేరం జరిపినట్లు కాదు. ఇద్దరు అన్నదమ్ములకు ఆస్తులన్నీ పంచగా ఒకగేదె మిగిలిందనుకోండి... ఆ గేదెను సగానికి నరికి చెరిసగం పంచినంత కష్టం.

విభజనలో సాధ్యాసాధ్యాలు, భవిష్యత్‌లో తలెత్తబోయే పర్యవసానాలను అంచనా వేయకుండా రాష్ట్ర విభజన గురించి గుడ్డిగా ప్రకటనలు చేస్తే, అతి గుడ్డిగా నిర్ణయాలు తీసుకుంటే నష్టపోయేది ప్రజలు... భావితరాల భవిష్యత్ కూడా!

తెలంగాణ ఉద్యమం రేగినప్పటి నుండి కూడా ప్రతి రాజకీయపార్టీ ఏ మార్గంలో దీని నుండి లాభం పొందాలా అనే ఆలోచిస్తుంది. తెలంగాణ విషయంలో అత్యధికంగా రాజకీయ లబ్దిపొందిన పార్టీ టీఆర్ఎస్. ఈ ఉద్యమాన్ని రెచ్చగొట్టిందే ఆ పార్టీ. తెలంగాణ మూలంగా ఎక్కువగా నష్టపోయింది తెలుగుదేశంపార్టీ. ఈ విషయంలో మొదట తెలంగాణకు వ్యతిరేకంగా, ఆ తర్వాత అనుకూలంగా చంద్రబాబు తీసుకున్న నిర్ణయాల వల్ల ఇరుప్రాంతాలలోనూ ఆ పార్టీ తీవ్రంగా దెబ్బతింది. ఇక దీని నుండి సాధ్యమైనంతగా ప్రయోజనం పొందడానికి బీజేపీ గట్టిగా ప్రయత్నిస్తూనే వుంది. తెలంగాణ విషయంలో నాయకత్వాలు చెరోదారి పట్టాయి. అయినా వాటికి పెద్దగా ఒరిగేదేమీ లేదు. ఈ అంశంలో వైయస్సార్ కాంగ్రెస్ సైతం జోడుగుర్రాల సవారీ చేస్తూ కేంద్రం ఏ నిర్ణయం తీసుకున్నా దానిపై ప్రజలను రెచ్చగొట్టాలనే ధోరణిలో వుంది.

తెలంగాణ అంశం మీద అన్ని రాజకీయపార్టీలు కూడా తమ ప్రయోజనాలకే పెద్దపీట వేస్తుంటే కాంగ్రెస్ మాత్రం పూర్తిగా చేతులు కట్టుకుంటుందా? ఓట్ల కోసం, సీట్ల కోసం ఎలాంటి విశ్వసనీయత పట్టించుకోకుండా నిర్ణయాలకైనా ఆ పార్టీ వెనుకాడదు. దేశం ఏమైనాపోనీ, రాష్ట్రాలు చంకనాకిపోనీ అధికారమే అంతిమ లక్ష్యంగా వుంటుంది ఆ పార్టీ తీరు. తెలంగాణ విషయంలో ఆ పార్టీ ఇలాంటి పోకడనే అనుసరిస్తుంది. ఈ రాష్ట్ర పరిస్థితులు ప్రజల భవిష్యత్తు ఆ పార్టీకి పట్టడం లేదు. కేవలం 2014లో ఓట్లు, లోక్‌సభ సీట్లే కీలకంగా తెలంగాణపై సరికొత్త నాటకాలకు తెరలేపుతున్నారు. సమస్యను ఇంతకాలం నాన్చి రాష్ట్రాన్ని తగలబడేలా చేసిన కాంగ్రెస్ అధిష్టానం ఆ మంటలను ఇప్పట్లో చల్లార్చేయకూడదనే ధోరణిలో వుంది. ఈ క్రమంలోనే 'రాయలతెలంగాణ' అనే ఒక దానిని వివాదాలలో పండుగ చేసుకోవడాని జనాల్లోకి చర్చకు వదిలారు. అసలు ఈ రాయల తెలంగాణ అడిగిందెవరు? అసలు ఈ విధంగా చీలిస్తే నష్టపోయేదెవరు? రాయలసీమలోని కర్నూలు, అనంతపురం జిల్లాలను తెలంగాణలో కలపాల్సిన అవసరమేముంది. తెలంగాణవాళ్లు పది జిల్లాలతో కూడిన తెలంగాణ కోరుతున్నారు. ఇష్టపడితే అడిగినా లేకపోతే, అసలు రాయలతెలంగాణ ప్రతిపాదనేంటి? రాయలతెలంగాణలో కర్నూలుజిల్లా ఆడుపోతే మిగిలిన సీమాంధ్ర పరిస్థితి ఏంటి? అప్పుడు శ్రీశైలం రిజర్వాయర్ పూర్తిగా రాయల తెలంగాణ పరిధిలోకి పోతుంది. అప్పుడు సీమాంధ్రకు చుక్కనీళ్లు రావాలన్నా కష్టమే. తెలంగాణలో కలిసేందుకు సీమ జిల్లా వాళ్లు కూడా సుముఖంగా లేరు. వాళ్లు తెలంగాణతో కంటే కూడా కోస్తాంధ్రాతో వుండడానికే ఇష్టపడతారు. వాళ్లు తెలంగాణకు బదులుగా గ్రేటర్ రాయలసీమను డిమాండ్ చేస్తున్నారు. సీమలోని నాలుగు జిల్లాలతో పాటు కోస్తాలోని నెల్లూరు, ప్రకాశం జిల్లాలను కలిపి గ్రేటర్ రాయలసీమను ఏర్పాటు చేయాలనేది వారి డిమాండ్. దీనికి నెల్లూరు, ప్రకాశం జిల్లాల వాళ్లు ఒప్పుకోరు. కోస్తా జిల్లాల వారికి రాయలసీమ వాతావరణం ఏ మాత్రం సరిపడదు. రాష్ట్రంలో సమస్య వచ్చింది తెలంగాణ విషయం మీదే! కేంద్రప్రభుత్వం దీనిని మాత్రమే పరిష్కరించాలి. పది జిల్లాల తెలంగాణ అడుగుతున్నారు. కాబట్టి ఇవ్వదమా? వద్దా? అనేది మాత్రమే కేంద్రం నిర్ణయించాలి. అంతేగాని ఒక సమస్య పరిష్కరించడానికి పది సమస్యలు సృష్టించడం రాజకీయ నైత్యానికి నిదర్శనం.



### విభజన అంత సులభమా?

అన్నదమ్ములు ఆస్తులు పంచుకున్నంత సులభంగా ఆంధ్రప్రదేశ్‌ను చీల్చలేరు. ఈ రాష్ట్రాన్ని రెండుగా చేయాలంటే అంతకు ముందుగా పరిష్కరించాల్సిన సమస్యలెన్నో వున్నాయి. ఇవి పరిష్కరించకుండా రాష్ట్రాన్ని చీల్చారంటే సీమాంధ్రకు అన్యాయం చేసినవాళ్లే అవుతారు.

ఒకవేళ తెలంగాణను ఏర్పాటు చేయాలన్నా అదంత సులభం కాదు. తెలంగాణ ఏర్పాటు జరిగితే సీమాంధ్రలో ఆందోళనలు ఉవ్వెత్తున లేస్తాయి. రాజకీయ సంక్షోభం, ఆర్థిక సంక్షోభం తలెత్తుతుంది. రాష్ట్రంలో వున్న పరిశ్రమలు ఇప్పటికే మూతపడుతున్నాయి. కొత్త పరిశ్రమలు వచ్చే అవకాశముండదు. సాఫ్ట్‌వేర్ రంగం కుదేలవుతుంది. ఇరు ప్రాంతాలలో చేపడుతున్న ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణానికి గండి పడుతుంది. ఇరు రాష్ట్రాల మధ్య జలవనరుల పంపిణీ పెద్ద సమస్య అవుతుంది. ముఖ్యంగా హైదరాబాద్ చుట్టూ సమస్య కేంద్రీకృతమవుతుంది. ఇన్నాళ్లుగా ఉమ్మడి నిధులతో అభివృద్ధి చేసుకున్న హైదరాబాద్‌ను వదులుకోవడానికి సీమాంధ్రవాళ్లు ఏంతమాత్రం అంగీకరించరు. హైదరాబాద్‌ను తెలంగాణకిచ్చేస్తే కొత్త రాష్ట్రంగా తెలంగాణను ఏర్పాటు చేసినట్లు కాదు. మిగతా ప్రాంతాన్ని ఒక కొత్త రాష్ట్రంగా ఏర్పాటు చేసినట్లే! అప్పుడు కొత్త రాష్ట్రానికి రాజధాని ఎక్కడ అనేది పెద్దప్రశ్నగా తయారవుతుంది. ఎవరిపాటికి వాళ్లు తమ జిల్లా కేంద్రాన్ని రాజధానిగా ప్రకటించాలని కోరుతారు. రాజధాని ఏర్పాటు విషయంలో గొడవలు తలెత్తుతాయి.

కాబట్టి విభజన అనేది కాంగ్రెస్ అధిష్టానం అలోచిస్తున్నంత ఆషామాషీ విషయం కాదు. సోనియాగాంధీయో, కాంగ్రెస్ కోర్‌కమిటీయో, వర్కింగ్ కమిటీయో ఏకపక్షంగా నిర్ణయించే అంశం కాదు. ఆంధ్రప్రదేశ్ ప్రజల మనోభావాలతో ముడిపడిన ఈ అంశాన్ని రాజకీయ కోణంలో చూడటాన్ని కాంగ్రెస్ మానుకోవాలి.

## 'అంతర్'జాతీయం

- ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ములాయంసింగ్ యాదవ్‌పై సిబిఐ కేసు ముందుకుండన్న వార్తలపై వార్తలపై ప్రతిపక్షాలు భగ్గుమంటున్నాయి. ఆహారభద్రత బిల్లు కోసం సమాజ్‌వాదీ మద్దతు కోసమే కాంగ్రెస్ ఆయనపై కేసును ఎత్తేయాలను కుంటుందని బీజెపీ, సీపీఐ, బిజెడిలు తప్పుపట్టాయి.
- ఈ నెల 20వ తేదిన చైనా మూడు ఉపగ్రహాలను విజయవంతంగా కక్షలో ప్రవేశపెట్టింది. లాంగ్‌మార్చ్-4సి రాకెట్ ప్రయోగంతో చువాంగ్‌సిన్-3, షియన్-7, షిజియన్-15 అనే మూడు ఉపగ్రహాలను కక్ష్యలో ప్రవేశపెట్టారు.
- ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి రమణసింగ్ ఓ కో-ఆపరేటివ్ బ్యాంకు మేనేజర్ నుండి కోటిరూపాయల లంచం తీసుకున్నారని ఆరోపిస్తూ కాంగ్రెస్ ఓ సీడిని విడుదల చేసింది. తనపై వచ్చిన ఆరోపణలను రమణసింగ్ ఖండించారు. ఇదివరో సృష్టించిన సిడి అని ఆయన కొట్టిపారేసారు.
- ప్రపంచంలో అత్యుత్తమ టాక్సీగా అంబాసిడర్ ఎంపికయ్యింది. గ్లోబల్ ఆటోమోటివ్ కార్యక్రమం 'టాప్‌గేర్' నిర్వహించిన ఓటింగ్‌లో అంబాసిడర్‌కు ఈ గౌరవం దక్కింది.
- గుజరాత్ ముఖ్యమంత్రి నరేంద్ర మోడీకి లౌకిక విలువలు లేవని, అందువల్ల ఆయన ప్రధాని కావాలని తాను కోరుకోవడం లేదని ఆర్థికశాస్త్ర నోబెల్ గ్రహీత అమర్త్యసేన్ చెప్పొన్నారు.
- గుజరాత్ సీఎం నరేంద్ర మోడీకి అమెరికా ఎప్పటికైనా వీసా ఇవ్వాల్సిందేనని బీజేపీ అధ్యక్షుడు రాజ్‌నాథ్‌సింగ్ అభిప్రాయపడ్డారు. అమెరికాలోని న్యూజెర్సీలో బీజేపీ విదేశీ మిత్రులు ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ మోడీ జాతీయ స్థాయి ప్రాముఖ్యతగల నాయకుడని, ఇప్పుడే ఆయనకు వీసా ఇస్తే మంచిదన్నారు.
- ఈ నెల 22వ తేదిన చైనాలో రెండు శక్తివంతమైన భూకంపాలు సంభవించాయి. టిబెట్‌కు సమీపంలో వైనాప్రావిన్సును భూకంపాలు కుదిపేసాయి. ఈ భూకంపాలలో వందమంది దాకా ప్రాణాలు కోల్పోగా 500మందికి పైగా గాయపడ్డారు. 20వేలకు పైగా ఇళ్ళు నేలమట్టమయ్యాయి.
- ఆస్ట్రేలియా క్రికెట్ దిగ్గజం షేన్‌వార్న్ క్రికెట్‌కు పూర్తిగా గుడ్‌బై చెప్పారు. ఇక నుండి వ్యాపారాలు, కామెంటరీల మీద దృష్టి పెడుతున్నట్లు ఆయన తెలిపారు.
- భారత్‌లో నాలుగురోజుల పర్యటనకు అమెరికా ఉపాధ్యక్షుడు జోసెఫ్ బిడెన్ 22వ తేదీ భారత్‌కు వచ్చారు. రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ, ఉపరాష్ట్రపతి హమీద్ అన్సారీ, ప్రధాని మన్మోహన్‌సింగ్, ప్రతిపక్షనేత సుష్మాస్వరాజ్‌లతో ఆయన సమావేశమయ్యారు. ఇరు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలపై ఆయన చర్చించారు.

## వార్త వ్యాఖ్య

వార్త :- మంచి అభ్యర్థులను ఒప్పుకోండి. - ఓటర్లకు చంద్రబాబు లేఖ.
వ్యాఖ్య :- ఏ పార్టీవారైనా వద్దాలేదా?
వార్త :- రాయలతెలంగాణకు ఒప్పుకోం. - మంత్రి టి.జి.వెంకటేష్.
వ్యాఖ్య :- ఒట్టి తెలంగాణకు ఒకేనా?
వార్త :- యూపిఏ వైఫల్య సర్కార్. - మాయావతి.
వ్యాఖ్య :- ఆ వైఫల్యంలో మీకూ భాగముందికదా!
వార్త :- మీ సంక్షేమ పథకాలు బాగున్నాయి.
- సీఎం కిరణ్‌కు యూపీ సిఎం అఖిలేష్ ప్రశంస.
వ్యాఖ్య :- అంటే మీ రాష్ట్రంలో పథకాలు ఇంతకంటే అధ్వాన్నంగా వున్నాయన్న మాట!
వార్త :- గాంధీ సభలకూ పావలా వసూలు చేశారు.
- మోడీ సదస్సు ఫీజు వివాదంపై బీజేపీ.
వ్యాఖ్య :- గాంధీ, మోడీ ఒకటేనంటారు.
వార్త :- నిజాలు ప్రచారం చేయండి బాబు!
- పార్టీ అధికార ప్రతినిధులతో రాహుల్.
వ్యాఖ్య :- నిజాలు చెబితే కాంగ్రెస్‌కు ఓట్లేస్తారా... మీ అమాయకత్వం కాకపోతే...
వార్త :- నాకెవరూ రాజకీయ భిక్ష పెట్టలేదు. - బొత్స.
వ్యాఖ్య :- ఎరు దాటాక తెప్ప తగలేయడం రాజకీయ నాయకులకు మామూలేలే...
వార్త :- ఢిల్లీకి రండి.
- సీఎం, డిప్యూటీ సీఎం, పీసీసీ చీఫ్‌లకు అధిష్టానం పిలుపు.
వ్యాఖ్య :- తెలంగాణ సెటిలయ్యే దాకా వీరిని ఢిల్లీలోనే వుంచుకుంటే సరి...
వార్త :- సమైక్యాంధ్రకు 'దేశం' మద్దతివ్వాలి. - మంత్రి గంటా.
వ్యాఖ్య :- వాళ్లు అన్నింటికీ మద్దతు పలుకుతూనే వున్నారుగా...
వార్త :- కాంగ్రెస్ పాలనలో ప్రజలకు మనశ్శాంతి లేదు. - షర్మిల.
వ్యాఖ్య :- నాయకులకు మాత్రం ఏదో ఉన్నట్లు...
వార్త :- పేదరికం తగ్గింది. - ప్రణాళికా సంఘం.
వ్యాఖ్య :- రోజుకు 27.20రూపాయల ఖర్చు ప్రకారం తీసుకుంటే ప్రపంచంలోనే ఎక్కడా పేదరికం వుండదుగా!

# పోరాటాలకు సిద్ధంకండి

## వికలాంగులకు మందా కృష్ణమాదిగ పిలుపు



ప్రభుత్వంపై పోరాటాలకు సిద్ధంకావాలని... విజయం వికలాంగులనే వరిస్తుందని... వీహెచ్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందాకృష్ణమాదిగ అన్నారు. సోమవారం వికలాంగుల తిరుగుబాటు యాత్రను ప్రారంభించిన సందర్భంగా నెల్లూరులోని ఏసీ సెంటర్‌లో ఏర్పాటుచేసిన బహిరంగసభలో మాట్లాడారు. వికలాంగుల హక్కుల పరిరక్షణలో నిర్లక్ష్యవైఖరిని అవలంబిస్తున్న ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పేందుకు వికలాంగులు తమ హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. వికలాంగులకు గతంలో నామమాత్రంగా కేటాయిస్తున్న బడ్జెట్‌ను ప్రభుత్వం 600కోట్లకు పెంచడం పోరాటాల ఫలితంగానే సాధ్యమైందన్నారు. ఎమ్మార్పీయస్‌లోని ప్రతి విభాగంలోనూ నాయకత్వం పెంపొందించే లక్ష్యంతో వికలాంగుల తిరుగుబాటుయాత్ర 18 [illegible] వీహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బాలాజీ ఆధ్వర్యంలో నిర్వహించేందుకు ప్రణాళికను రూపొందించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీయస్ నాయకులు తెన్నీ రమణయ్యమాదిగ, మందా పెంచలయ్య మాదిగ, ముంచు వేణుమాదిగ, మందా రవిమాదిగ, బెజవాడ పాపయ్య మాదిగ, వీహెచ్‌పీఎస్ నాయకులు అవుల నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# రామలింగం గబ్బు పట్టిస్తున్నాడు

నెల్లూరు ఎన్జీవో హోంలో ఈనెల 24న ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మిక సంఘాలు జనవిజ్ఞాన వేదిక ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వివిధ సంఘాల నాయకులు జిల్లా విద్యాశాఖాధికారి రామలింగంపై ధ్వజమెత్తారు. ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యంపై ఇటీవల కొందరు చేసిన ఆరోపణల వెనుక డీఈఓ రామలింగం హస్తం వుందని, అతని అవినీతి, అక్రమాలపై జరుగుతున్న ఆందోళనలను ప్రక్కదోవ పట్టించడానికే నిజాయితీగా వ్యవహరించే విఠపుపై వారు చేస్తున్న చవకబారు ఆరోపణలు మానుకోవాలని హితవుపలికారు. సమావేశంలో జిల్లా ఎన్జీఓ సంఘం అధ్యక్షులు చౌస్వా రవీంద్రబాబు మాట్లాడుతూ పని చేసిన ప్రతిజిల్లాలో వివాదాస్పదుడై ఏసీబీ కేసులో సస్పెండైన రామలింగం నిజాయితీపరుడని పేర్కొనడం సిగ్గుచేటన్నారు. దేశంలోనే ప్రముఖ విద్యావేత్తగా గుర్తింపబడి, రెండుసార్లు ఎమ్మెల్సీగా ఎన్నికై మేధావుల మద్దతు, ప్రజాదరణ కలిగిన విఠపు బాలసుబ్రహ్మణ్యంపై డీఈఓ రామలింగానికి అమ్ముడుపోయిన కొంతమంది నాయకులు చేసిన ఆరోపణల్ని ఖండిస్తున్నామన్నారు. జనవిజ్ఞానవేదిక జిల్లా అధ్యక్షులు ఎస్‌కె గౌస్‌బాషా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎమ్మెల్సీలకు ఇచ్చిన 10కోట్ల విలువైన ఇళ్ళ స్థలాలను తృణప్రాయంగా నిరాకరించిన విఠపుపై అవినీతి ఆరోపణలు చేయడం హాస్యాస్పదమని పేర్కొన్నారు. యుటిఎఫ్ సహాధ్యక్షులు పి.బాబురెడ్డి మాట్లాడుతూ డీఈఓ రామలింగం పరీక్షల సమయంలో ప్రభుత్వ పాఠశాలల్ని, [illegible], ప్రైవేటు పాఠశాలలకు ఏలా సేవ చేసాడో ఒకసారి పత్రికలు తిరగేస్తే తెలుస్తుందని, రామలింగం వేధింపులకు గురైన ఎక్కువమంది బలహీన వర్గాల ఉపాధ్యాయులు, మహిళలే అన్న విషయం గమనార్హమని పేర్కొన్నారు.


సమావేశంలో [illegible] ఉద్యోగ సంఘ నాయకులు [illegible], కాంట్రాక్టు లెక్చరర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు [illegible], ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు టి.సూరిబాబు, [illegible] నాయకులు కె.అజయ్‌కుమార్, [illegible] ఉద్యోగుల సంఘం [illegible] నాయకులు కె.సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

ఫంగస్, చేపల
రైతులకు గొప్ప అవకాశం
చేపల మేత 1 Kg. రూ. 22
(పిల్లెట్) ప్రొటీన్ 23%
ఇంటివద్దకే సరఫరా చేయబడును
గోల్డెన్ ఫీడ్స్ పెద్దపడుగుపాడు, నెల్లూరు.
సెల్: 08622-256596
9440279762

## అదిరిందయ్యా
(మొదటిపేజీ తరువాయి)

తన వారిని గెలిపించుకోవడమే కాదు, రాష్ట్రంలో వైయస్సార్‌కాంగ్రెస్‌కు పెద్ద నాయకులమని చెప్పుకుంటున్న మేకపాటి సోదరులకు తల తిరిగేలా చేసారు. వాళ్ల సొంతవూరు బ్రాహ్మణపల్లిలోనే తన అభ్యర్థిని గెలిపించుకున్నాడు.

నెల్లూరు లోక్‌సభకు జరిగిన ఉప ఎన్నికలలో వైకాపా అభ్యర్థి మేకపాటి రాజమోహన్‌రెడ్డి దాదాపు 3లక్షల ఓట్ల మెజార్టీతో గెలిచాడు. అప్పుడు ఆత్మకూరు నియోజకవర్గంలో కూడా మేకపాటికి 30వేల ఓట్ల మెజార్టీ వచ్చింది. ఈ మెజార్టీ చూస్తే నియోజకవర్గంలో ఇక కాంగ్రెస్ అనేదే కనిపించకూడదు. కాని ఆనం సోదరులు ఎప్పుడూ గాలి రాజకీయాలు చేయరు. ప్రతికూల వాతావరణంలో కూడా ఎదురొడ్డి నిలిచి పోరాడేతత్వం వారిది. మేకపాటి మెజార్టీ చూసి ఆనం రామనారాయణరెడ్డి ఏ మాత్రం బెదిరిపోలేదు. ఆత్మకూరు నియోజకవర్గంలో గ్రామాలవారీగా కేడర్‌ను పటిష్ఠం చేసాడు. ప్రతిగ్రామంలో తన కంటూ ఒక వర్గాన్ని పోలింగ్‌బూత్‌ల వద్ద నిలబడే మనుషులను ఏర్పాటు చేసుకున్నాడు. మొన్న సొసైటీ ఎన్నికలు చూస్తే మెజార్టీ సొసైటీలలో తన మద్దతుదారులనే గెలిపించుకున్నాడు. మేకపాటి సొంత మండలం మర్రిపాడులోకూడా బూదవాడ, భీమవరం సొసైటీలలో తన వారినే గెలిపించుకున్నాడు. ఇప్పుడు పంచాయితీ ఎన్నికలు చూస్తే తన నియోజకవర్గంలో కాంగ్రెస్‌కే ఎక్కువ స్థానాలు వచ్చేలా చేసుకున్నాడు. ఆత్మకూరు నియోజకవర్గంలో 104 పంచాయితీలకుగాను కాంగ్రెస్ మద్దతుదారులు అత్యధికంగా 57స్థానాలను దక్కించుకున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ 32స్థానాలతో రెండోస్థానంలో నిలవగా తెలుగుదేశం మాత్రం 9స్థానాలతో ఎక్కడికో పోయింది. మొత్తానికి ఆత్మకూరుపై తన పట్టు ఏ మాత్రం సడలలేదని మంత్రి ఆనం నిరూపించాడు.





ఈ నెల 22వ తేదీన నెల్లూరుకు విచ్చేసిన ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ ఎ.కె.ఖాన్‌కు నెల్లూరు పోలీస్‌మైదానంలోని పోలీస్ అతిథిగృహం వద్ద స్వాగతం పలుకుతున్న ఆర్టీసీ అధికారులు.

# నెల్లూరు కబుర్లు

## ఖాన్‌సాబ్ వచ్చాడు

ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ ఎ.కె.ఖాన్ సోమవారం నెల్లూరు వచ్చారు. నెల్లూరు పోలీస్ పెరేడ్‌గ్రౌండ్‌లోని పోలీస్ అతిథి గృహంలో బసచేశారు. నెల్లూరు ఆర్టీసీ అధికారులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. ఆయన ఆర్టీసీ అధికారులతో సమావేశ మయ్యారు. మంగళవారం నెల్లూరు ప్రధాన ఆర్టీసీ బస్టాండ్‌ను, ఆత్మకూరు బస్టాండ్‌ను పరిశీలించారు. నెల్లూరు ఆర్టీసీ బస్టాండ్ ప్రతిరోజు ఉచ్చకంపు కొడుతుండేది. ప్రయాణీకులు నిలుచోవా లన్నా కష్టంగా వుండేది. ఖాన్ రాక పుణ్యమా అని బస్టాండ్ ఆవరణంలో బ్లీచింగ్ చల్లి ఆ ఒక్కరోజు ప్రయాణీకులకు కంపు నుండి ఉపశమనం కలిగించారు. మంగళవారం ఆయన పర్యటన ముగించుకుని తిరిగి వెళ్లిపోయారు.

## పిండేస్తున్నాడు



ఎస్పీగా బి.వి.రమణకుమార్ వున్నప్పుడు జిల్లాలో కొంతమంది పోలీసు అధికారులు సుఖం మరిగారు. పోలీసు ఉద్యోగాన్ని కూడా సాఫ్ట్‌వేర్ లేదా బ్యాంకు క్లర్క్ ఉద్యోగం తరహాలో టైం టు టైం అన్నట్లు చేసారు. రమణకుమార్ వీక్‌నెస్‌ను కనిపెట్టి వీళ్లు ఆయన ముందు 'క్యాప్' ప్రాజెక్ట్‌ను పొగుడుతూ ఆయన తమ జోలికి రాకుండా చేసుకున్నారు. కాని ఇప్పుడొచ్చిన రామకృష్ణ మాత్రం పోలీసు అధికారులను పిండేస్తున్నారు. సబ్‌డివిజన్‌లు, సర్కిల్, స్టేషన్‌ల పరిధిలో ఎటువంటి సంఘటనలు జరిగినా దానికి డిఎస్పీలు, సిఐలు, ఎస్‌ఐలదే బాధ్యతగా చెప్పేసారు. సిబ్బంది ఎవరు తప్పుచేసినా, పొరపాట్లు చేసినా వెంటనే ఛార్జి మెమోలు ఇచ్చేస్తున్నారు. అడ్మినిస్ట్రేషన్‌లో రామకృష్ణ గట్టోడని పేరుంది. తప్పు చేస్తే శిక్ష తప్పదనే రకం. మొన్నటి దాకా పోలీసు విధిని బ్యాంకు ఉద్యోగం మాదిరిగా తాపీగా చేసిన కొందరు పోలీసు అధికారులకు ఈయన వద్ద పనిచేయడం కష్టంగా వుంది.

## సమాజసేవలో యువత భాగస్వామ్యం కావాలి

### నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే ఆనం



రక్తదానం చేస్తున్న విహెచ్‌పి కార్యకర్తలు

సమాజసేవలో యువత భాగస్వామ్యంకావాలని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం స్వామివివేకానంద, అల్లూరి సీతారామరాజు జయంతిని పురస్కరించుకొని నగరంలోని కోటమిట్ట సెంటర్‌లో విశ్వహిందూపరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి ఆనం వివేకానందరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. నెల్లూరు నగర ఎమ్మెల్యే ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి మాట్లాడుతూ స్వామివివేకానంద ఆశయసాధనకు వీహెచ్‌పీ చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపీ జిల్లా అధ్యక్షుడు సురేంద్రరెడ్డి బిజెపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మిడతల రమేష్, విహెచ్‌పీ రాష్ట్ర సంఘటనా కార్యదర్శి కన్నా భాస్కర్, ఆర్‌ఎస్‌ఎస్ విభాగ్ ప్రచారక్ శ్రీనివాసులురెడ్డి, బిజెపీ రాష్ట్ర కార్యదర్శి కాకు విజయలక్ష్మి, విహెచ్‌పినేతలు మెంటా రామ్మోహన్‌రావు, బళ్ళారి మధుసూదన్, కొండూరు వెంకటేశ్వర్లు, చింతాల సుకుమార్, రాజగోపాల్‌రెడ్డి, ఎడవల్లి సురేష్, వేమా సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి కల్యాణంలో లడ్డూల వితరణ

శ్రీవారి జన్మ నక్షత్రం శ్రవణాన్ని పురస్కరించుకొని ప్రతినెలా టిటిడీ కల్యాణమండపంలో నిర్వహించే శ్రీవారి కల్యాణ మహోత్సవంలో లడ్డూ ప్రసాదాన్ని వితరణగా అందించనున్నట్లు ధర్మ ప్రచారమండలి జిల్లా అధ్యక్షుడు సీవీ సుబ్రహ్మణ్యం తెలిపారు. నెల్లూరు నగరం దర్గామిట్ట టిటిడి కల్యాణమండపంలో ఇటీవల ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రెండువేల లడ్డూల వరకు రూ. 8.50లు లెక్కన సాధారణ రుసుముతో అందిస్తామని టిటిడి అధికారులు హామీ ఇచ్చారన్నారు. ప్రతినెలా జరిగే కల్యాణానికి ఒక్కో దాత ఈ మొత్తాన్ని చెల్లించి ఆయన పేరుమీద దివ్య ప్రసాదాన్ని భక్తులకు ఉచితంగా అందిస్తామన్నారు. ఈ సమావేశంలో ప్రచార మండలి సభ్యులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగులకు ఉచిత వైద్యశిబిరం



ఏపి స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నెల్లూరు జిల్లాశాఖ మరియు రోటరీ క్లబ్ నెల్లూరు సంయుక్తంగా ఈనెల 21న ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. దాదాపు 300మంది సీనియర్ సిటిజన్లు, పెన్షనర్లను చెన్నై అపోలో హాస్పిటల్ ఆర్థోస్పెషలిస్ట్ డా॥విజయకుమార్, నెల్లూరులోని ఆర్థోస్పెషలిస్ట్ డా॥నరేంద్రరెడ్డిలు పరీక్షించి కీళ్ళనొప్పులు, మోకాళ్ళ నొప్పులు తదితర ఎముకల వ్యాధులకు తగిన సూచనలు ఇచ్చి తగ్గింపురేటుకు మందులు అందించారు. రోటరీ క్లబ్ జనరల్ హాస్పిటల్ వైద్యులు డా॥దొరస్వామినాయుడు బి.పి, షుగర్ మొదలగు దీర్ఘకాలిక రుగ్మతలకు రోగులను పరీక్షించి ఉచితంగా మందులు ఇచ్చారు. కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం అధ్యక్షులు కె.రామకృష్ణారెడ్డి, కార్యదర్శి ఐ.లక్ష్మీనారాయణ, రోటరీక్లబ్ అధ్యక్షులు టి.శేఖర్, కార్యదర్శి కె.ప్రతాప్‌కుమార్, పెన్షనర్ల సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

### అఖిలేష్‌యాదవ్‌ను కలిసిన

## నెల్లూరుజిల్లా నేతలు

ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్‌ను హైదారాబాద్‌లో ఆదివారం నెల్లూరుజిల్లా సమాజ్‌వాదిపార్టీ కన్వీనర్ రవికుమార్ యాదవ్, పార్టీ జిల్లా యూత్ నాయకులు జనార్ధన్‌యాదవ్, వేణుగోపాల్ తదితరులు కలిసారు. సమాజ్‌వాదిపార్టీ అభివృద్ధికి కృషి చేయాల్సిందిగా అఖిలేష్ సూచించారని నేతలు తెలిపారు. అనంతరం కేంద్రమంత్రి చిరంజీవిని కలిసినట్లు పేర్కొన్నారు.

## పట్నమంతా పల్లెల్లో...

సాధారణంగా పల్లెవాసులు పట్టణాలకు వలసొచ్చి వుంటారు. ఉద్యోగరీత్యా, లేదా పిల్లల చదువుల కోసం చాలామంది గ్రామాలను వదిలి నెల్లూరు నగరంలో నివసిస్తున్నారు. సంక్రాంతి, దీపావళి వంటి పండుగలు, ఊర్లో తిరునాళ్లప్పుడు వీళ్లంతా స్వగ్రామాలకు పోతుంటారు. ఇప్పుడు గ్రామాలలో పంచాయితీ ఎన్నికలు జరుగుతుండడంతో చాలా మంది నెల్లూరు నుండి తమ స్వగ్రామాలకు తరలిపోయారు.

## జడ్పీలో ఇంకా స్పెషల్ పాలనే

జిల్లా, మండల పరిషత్‌లలో ప్రత్యేకాధికారి పాలనను మరో ఆరునెలలు పొడిగిస్తూ ప్రభుత్వం పంపిన ఉత్తర్వులు జిల్లా కేంద్రానికి చేరాయి. ఈనెల 21వతేదీతో మండల పరిషత్ కార్యాలయాల్లో గతంలో కొనసాగుతున్న ప్రత్యేకాధికారి పాలన ముగిసింది. అలాగే జడ్పీ కార్యాలయంలో ఈనెల 23వతేదీ నాటికి ప్రత్యేకాధికారి పాలన ముగిసింది. ఈ రెండు స్థానిక సంస్థలకు ఇంకా ఎన్నికలు జరగనందున మరో 6నెలలు ప్రత్యేకాధికారి పాలనను పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.

## నిప్పో ఆవరణలోకి షిరిడి సాయి

నెల్లూరు వేదాయపాళెంలోని నిప్పో ఫ్యాక్టరీని ఆనుకుని జాతీయ రహదారిపై వున్న షిర్డి సాయిబాబా మందిరాన్ని తొలగించి నిప్పో ఫ్యాక్టరీ ఆవరణలోనే కొత్త మందిరాన్ని నిర్మించనున్నారు. వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా వుందని అధికారులు సూచించడంతో నిప్పో ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టర్ పొట్టేపాటి ద్వారకానాథ్‌రెడ్డి ఫ్యాక్టరీ ఆవరణలో నిర్మించతలపెట్టారు. ఆగష్టు 1న మందిర నిర్మాణానికి శంకుస్థాపన చేస్తామని ఆ మందిర కమిటీ సభ్యులు పి.దయాకర్‌రెడ్డి తెలిపారు.

## కోటగిరి మంచినేత

మాజీమంత్రి, సీనియర్ నాయకుడు కోటగిరి విద్యాధరరావు మృతి పట్ల తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు. తన జీవితంలో మచ్చలేని రాజకీయవేత్తగా నిలిచారని, ఆయనతో కలిసి పనిచేయడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఆయన మృతికి సోమిరెడ్డి సంతాపం ప్రకటించారు.



## ఆర్థోక్లినిక్ ప్రారంభం

నెల్లూరులోని రామచంద్రారెడ్డి ప్రజా వైద్యశాల వీధిలో ఈనెల 21న ప్రసన్న ఆర్థోపెడిక్ క్లినిక్ ప్రారంభోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఆర్థోపెడిక్ సర్జన్ డా॥పెల్లేటి ప్రసన్నకుమార్‌రెడ్డి కీళ్ళనొప్పులు, నడుము, వెన్నుపూస రుగ్మతలతో బాధపడుతున్న 300మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీచేసారు. ఆస్టియోపోరోసిస్ రోగగ్రస్థులు తీసుకోవలసిన జాగ్రత్తలు, ఫిజియోథెరపీ గురించి తెలియజేసారు.

## "మనగుడి" గోడపత్రిక విడుదల

నెల్లూరు దర్గా మిట్టలోని తిరుమల తిరుపతి దేవస్థాన కల్యాణ మండపంలో ఈ నెల 21న "మనగుడి" పేరుతో ఆధ్యాత్మిక కార్యక్రమాల గోడపత్రికను తితిదే ధర్మప్రచార పరిషత్ కోఆర్డినేటర్ ఎం. శ్రీహరి, తితిదే ధర్మప్రచార మండలి అధ్య క్షులు సివి.సుబ్రహ్మణ్యంలు తదితరులు విడుదల చేసారు. ఆగష్టు 8నుంచి 21 వరకు శ్రీ విజయనామ సంవత్సరం శ్రావణ పౌర్ణమిని పురస్కరించుకొని వివిధ ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలను తితిదే, దేవాదాయ ధర్మాదాయ శాఖలు నిర్వహిస్తున్నాయని వారు తెలిపారు. అలాగే "ఆలయశోభ" పేరుతో జిల్లాలోని హరిజన, గిరిజనకాలనీల్లోని ఆలయాల మరమ్మత్తులు చేస్తున్నామన్నారు.

## జ్ఞాపకశక్తి, యోగాలపై ఉచిత శిక్షణ



జ్ఞాపకశక్తి పెరుగుదలపై శిక్షణ ఇస్తున్న సనత్‌కుమార్‌రెడ్డి

నెల్లూరు ఆర్టీసి బస్టాండ్ దగ్గరగల రోటరీ ఆడిటోరియంలో రోటరీక్లబ్ నెల్లూరు ఆధ్వర్యంలో జ్ఞాపకశక్తి పెంపుదల, యోగాశిక్షణ సంవత్సరం పొడవునా జరుగునని రొటేరియన్ క్లబ్ ప్రెసిడెంట్ టి.శేఖర్ తెలిపారు. జ్ఞాపకశక్తి పెరుగుదలపై రొటేరియన్ సనత్‌కుమార్‌రెడ్డి, యోగాపై రొటేరియన్ విశ్వేశ్వరరావులు శిక్షణ ఇస్తారని వివరాలకు 94418 54387లో సంప్రదించమని తెలిపారు. కష్టమైన విషయాలను గుర్తుపెట్టుకోవడానికి ఆక్రోనిమ్ పద్ధతి, ఎక్కువ పదాలను క్రమపద్ధతిలో గుర్తుపెట్టుకొనుటకై లింక్ పద్ధతి తదితర పద్ధతులలో ఉచితంగా శిక్షణ ఇస్తారని ప్రజలు ఈ శిక్షణలను ఉపయోగపెట్టుకోవాలని కోరుతున్నారు.

## బెంగుళూరును తలపిస్తున్న నెల్లూరు

మొన్నటిదాకా ఎండలతో అల్లాడిన నెల్లూరు, ఇప్పుడు బెంగుళూరు, ఊటీ వంటి ప్రాంతాలను తలపిస్తుంది. గత పదిరోజులుగా నగరంలో ఎడతెరిపి లేకుండా వర్షాలు పడుతూనేవున్నాయి. అయితే ఇవి భారీవర్షాలు కావు. చిరుజల్లులు పడుతున్నాయి. వాతావరణం ఎంతో ఆహ్లాదకరంగా వుంటుంది.

PDF Compressor Free Version



# ఇది ఆసుపత్రా.. బందెలదొడ్డా?

సింహపురి సమాచారం

--- పెద్దాసుపత్రి నిర్వహణపై మండిపడ్డ కలెక్టర్ ---



వైద్యాధికారులతో సమీక్షాసమావేశం నిర్వహిస్తున్న కలెక్టర్ శ్రీకాంత్

జిల్లా కలెక్టర్ ఎన్.శ్రీకాంత్ ఈనెల 20న నెల్లూరులోని పెద్దాసుపత్రి (డీఎస్ఆర్ ప్రభుత్వ వైద్యశాల)ని సందర్శించి సిబ్బంది నిర్లక్ష్యంపై మండిపడ్డారు. ఆసుపత్రిలోని అన్ని వార్డులను నిశితంగా పరిశీలించిన ఆయన అక్కడి అపరిశుభ్రత, రోగులపట్ల సిబ్బంది వ్యవహారశైలిపట్ల ఆగ్రహించారు. డయాలసిస్ కేంద్రాన్ని ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడం, సెంట్రల్ డ్రగ్ స్టోర్‌లో కాలం చెల్లిన మందులను వుంచుకోవడంపై తీవ్రంగా స్పందించారు. వైద్యసిబ్బంది ఆత్మవిమర్శ చేసుకొని పేదలకు సేవలందించాలని సూచించారు. అలాగే ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణ పనులను పర్యవేక్షించి ఇంజనీర్లతో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, లేదంటే పర్యవసానం తీవ్రంగా వుంటుందని హెచ్చరించారు. ఆ సమయంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ సుబ్బారావు, డిసిహెచ్ నిర్మల, ఇన్‌చార్జి డిఎంహెచ్ఓ సుధాకర్ తదితరులున్నారు.

# లేచింది మహిళాలోకం...



ఈ నెల 23న జరిగిన పంచాయితీ ఎన్నికల సందర్భంగా కలిగిరి మండలం ముస్తాపురంలోని పోలింగ్ కేంద్రంలో ఓటు వేయడానికి బారులు తీరిన మహిళలు

# ఆధ్యాత్మిక విప్లవానికి ఆద్యులు త్యాగయ్య, అన్నమయ్యలు

- ప్రముఖ సినీదర్శకులు సింగీతం శ్రీనివాసరావు



శ్రావ్యంగా శాస్త్రీయ సంగీత కచ్చేరి నిర్వహిస్తున్న కుమారి శ్రేయ



శ్రేయ గురువు వైజర్సు బాలసుబ్రహ్మణ్యంను సత్కరిస్తున్న వీరిశెట్టి హాజరత్‌బాబు, సింగీతం శ్రీనివాసరావు

సంగీతంలో త్యాగయ్య, అన్నమయ్యలు ఒక ఆధ్యాత్మిక విప్లవాన్ని తీసుకొచ్చారని, అదే విధంగా ఈరోజు సంగీతాచార్య డాక్టర్ వైజర్స్ బాలసుబ్రహ్మణ్యం, కర్ణాటక శాస్త్రీయ సంగీత కళాకారిణి కుమారి సర్వేపల్లి శ్రేయ ఆలపించిన సంగీత కృతులు, శాస్త్రీయ సంకీర్తనలు అజరామృతాలని ప్రముఖ సినీ దర్శకులు సింగీతం శ్రీనివాసరావు ప్రశంసించారు. ఆదివారం నెల్లూరు నగరంలోని టౌన్‌హాలులో కళాంజలి సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో భైరవి సంగీత అకాడమీ ముఖ్యనిర్దేశకులు డాక్టర్ వైజర్సు బాలసుబ్రహ్మణ్యంకు కళాంజలి పురస్కారాన్ని ప్రదానంచేశారు. ఈ సందర్భంగా బాలసుబ్రహ్మణ్యంకు సింహపురి సీమలో ఇలాంటి సత్కారం అందుకోవడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. చెన్నై శార్వాణి సంగీతసభ అధ్యక్షుడు మల్లాది సచ్చిదానందమూర్తి మాట్లాడుతూ శాస్త్రీయ సంగీతం వినడం ద్వారా పాపాలు తుడిచి పెట్టుకు పోతాయన్నారు. సంగీతం అంటే అద్భుతసృష్టి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మురళీకృష్ణ గ్రూఫ్ ఆఫ్ హోటల్స్ యం.డి.వీరిశెట్టి హాజరత్‌బాబు, గానకళ సంగీత మాస పత్రిక నిర్వాహకుడు మునుగంటి శ్రీరామమూర్తి, బిక్షాటనాపూర్వక త్యాగరాజ స్వర్ణోత్సవసభ శాశ్వత కార్యదర్శి యనమంద్ర నాగదేవిప్రసాద్, కళాంజలి సాంస్కృతికసంస్థ వ్యవస్థాపకుడు అనంత్, కన్వీనర్ దువ్వూరు బెనర్జీ, నాతా కృష్ణకుమార్ తదితర నగరప్రముఖులు పాల్గొన్నారు. డాక్టర్ వైజర్సు శిష్యురాలు సింహపురి కర్ణాటక సంగీత కళాకారిణి సర్వేపల్లి శ్రేయ ఆలపించిన శాస్త్రీయ సంగీత కచేరి వీనులవిందుగా సాగింది. వాయిద్య సహకారాన్ని వయోలిన్ ఒ.రాజశేఖర్, మృదంగం ఇ.పినాకపాణి, కంజీర వి.శాంతికళాధర్‌లు అందించారు. సభా కార్యక్రమాన్ని వై.శైలజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింహపురి కళాప్రియులు, కళాకారులు, అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# రొయ్యలసాగులో నిపుణుల కొరత



సదస్సులో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే బీద మస్తాన్‌రావు

నెల్లూరులోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం మెరైన్ బయాలజీ, ముంబయిలోని కేంద్రీయ మత్స్య పరిశోధన సంస్థ సంయుక్త నిర్వహణలో వెనామీ రొయ్యల సాగు - సవాళ్ళపై జాతీయస్థాయి సదస్సు ఈ నెల 22న జరిగింది. సదస్సులో 157మంది పరిశోధకులు, శాస్త్రవేత్తలు పాల్గొనగా ముఖ్యఅతిథిగా బిఎంఆర్ హేచరీస్ అధినేత, కావలి ఎమ్మెల్యే బీద మస్తాన్‌రావు పాల్గొని మాట్లాడారు. రొయ్యలసాగులో నిపుణుల కొరత తీవ్రంగా వుందన్నారు. విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో చదివిన విద్యార్థులకు తమ సంస్థ అపార అవకాశాలు కల్పిస్తుందన్నారు. వారు పరిశోధనలో ఉత్తమ ఫలితాలు సాధించడానికి అన్ని విధాలా సహకరిస్తామన్నారు. ఆక్వా రంగంలో యువతకు ఉపాధి పరంగా ఉజ్వల భవిష్యత్తు వుందని పేర్కొన్నారు. సదస్సులో విఎస్‌యు ఉపకులపతి ఆచార్య రాజారామిరెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య నాగేంద్రప్రసాద్, కళాశాల ప్రిన్సిపాల్ ఎం.శ్రీనివాసులు రెడ్డి, సదస్సు నిర్వహణా కార్యదర్శులు డా॥ సి. హెచ్.వెంకట్రాయులు, డా॥ ఎ.కె.రెడ్డి, అధ్యాపకులు డా॥ హనుమా రెడ్డి, డా॥ నరసింహారావు, డా॥ సుజయకుమార్, గుజరాత్ రాష్ట్ర శాస్త్రవేత్త డా॥ సి.గోపాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# నూతన నేతలతో భాజపా అనుబంధ సంఘాలు

నెల్లూరు మినీబైపాస్‌లోని భారతీయ జనతాపార్టీ కార్యాలయంలో ఈ నెల 22న భాజపా జిల్లాశాఖ అనుబంధ సంఘాలకు చెందిన నేతలు బాధ్యతలు స్వీకరించారు. నెల్లూరు నగర అధ్యక్షుడు ముండ్ల ఈశ్వరయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మహిళా మోర్చా నగర అధ్యక్షులుగా ఎ.శాంతమ్మ, ప్రధాన కార్యదర్శిగా శాంతకుమారి, యువమోర్చా నగర అధ్యక్షులుగా కె.మధు, సమాచారహక్కు కన్వీనర్‌గా గుర్రం ప్రసాద్, నాయీబ్రాహ్మణ సెల్ నగర కన్వీనర్‌గా సిరివెల్లి చంద్రశేఖర్, ఐటీ సెల్ నగర కన్వీనర్‌గా రామిశెట్టి వెంకటేశ్వర్లు, రోడ్డుమార్జిన్ వ్యాపారుల సెల్ నగర కన్వీనర్‌గా వెంకటరమణయ్యలు బాధ్యతలు స్వీకరించారు.

కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పార్టీ జిల్లా అధ్యక్షులు సురేంద్రరెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి కర్నాటి ఆంజనేయరెడ్డి, ప్రధానవక్తలుగా బిజెవైయం జిల్లా అధ్యక్షులు మొగరాల సురేష్, గీత సెల్ కన్వీనర్ మారుబోయిన శ్రీనివాసులు, భాజపా నగర నాయకులు చక్రధర్, ఆదినారాయణ, ఆత్మకూరు అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులకు బందోబస్తు.. దొంగలు మస్తు.. మస్తు...

నెల్లూరుజిల్లాలో ఈ నెల 23 నుంచి 31 వరకు జరిగే మూడంచల గ్రామపంచాయితీ ఎన్నికల బందోబస్తుకు జిల్లా వ్యాప్తంగా పోలీసు సిబ్బందిని కేటాయిస్తూ జిల్లా ఎస్పీ పీవీయస్ రామకృష్ణ ఆదేశాలిచ్చారు. దీంతో రాత్రికి రాత్రే వీరంతా వారికి కేటాయించిన ప్రాంతాలకు విధులకు వెళ్ళిపోయారు. దాంతో జిల్లాలోని 69పోలీసుస్టేషన్లు ఖాళీ అయిపోయాయి. ఈ ఎన్నికల్లో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ఎస్పీ పటిష్ఠ బందోబస్తును ఏర్పాటుచేసారు. నెల్లూరుజిల్లా నుంచి 3067మంది పోలీసుఅధికారులు, సిబ్బందిని ఏర్పాటు చేసారు. వీరుగాక ఇతర జిల్లాల శాఖల నుంచి మరో 872మంది బలగాలను దింపారు. ఒక్కోస్టేషన్లో కేవలం ముగ్గురు సిబ్బందినే ఉండేలా చర్యలు తీసుకున్నారు. దీంతో పోలీసుస్టేషన్లు కళావిహీనంగా మారిపోయాయి. ఇదే పరిస్థితి సుమారు 11రోజుల పాటు ఉంటుంది. ఇదే అదనుగా సందట్లో సడేమియా అంటూ జిల్లాలో దొంగలు తిష్టవేశారు. పోయిన సంవత్సరం జైలుపాలైన దొంగలు, దోపిడీదొంగలు, బెయిలుపై విడుదలై జనజీవనస్రవంతిలో కలిసిపోయారు. ఇటీవల జిల్లాలో, నగరంలో వరుసచోరీలు ఎక్కువయ్యాయి. ప్రజలారా జూలై నెల 31దాకా అప్రమత్తంగా ఉండండి. ఇంటికి తాళంవేసి ఊరికెళ్లినా ఆ తాళాలు బద్దలుకొట్టి ఉన్నదంతా దొంగలపాలయ్యే అవకాశముంది.



# కదంబం

## ఒక దెబ్బ కొడితే

కె. శివారెడ్డి
హైదరాబాద్. 040-24064195

ఒక దెబ్బకొడితే
వేయిదెబ్బలై, లక్షదెబ్బలై ప్రతిధ్వనిస్తున్నాయి
ఆ పిల్లాడి కన్నీటిచుక్కలు
అద్దాలై, అద్దాలముక్కలై, లక్షోపలక్షలై
ప్రతిధ్వనిస్తూ, ప్రతిబింబిస్తున్నాయి
ఆ కన్నీరు భూమ్మీద పడకూడదు
భూమి బద్దలవుతుంది, బీటలువారి
తునాతునకలై ఆక్రోశించి, చనిపోతుంది
ఒక్క దెబ్బకొడితే
విడిపోయినవన్నీ కలిసి, ఒక్కటవ్వాలి
ఒకమహోషుంటానాదంగా ప్రతిబింబించాలి
ఒక దెబ్బకొడితే
విరిగిపోతున్నా ఆగిపోవాలి,
వికృత ఆకారాలన్నీ
సౌందర్య సాగర శరీరాలై దొర్లిపోవాలి.

ఒక్క దెబ్బకొడితే
కొత్త సృజన జరిగిపోవాలి

## చౌకెస్కా

- కె. శివారెడ్డి

రేఖలు కొంతే చెబుతాయి
రంగులు అంతా చెబుతాయి
నాతో మాట్లాడు
 నేను నీ పెన్సిల్ అవుతా
 నేను నీ పలకనవుతా
 నేను నీ రంగునవుతా
 నేను నీ ఆకాశపు కాన్వాస్‌నవుతా
తికమకలొద్దు, బహార్గతమవ్
అప్పుడప్పుడు
చౌకెస్కాను తిరగేసి తొడుగు
తొడుగులు తీసే కార్యక్రమం కవిత.

# నెల్లూరునేతలపై ఆమ్నెస్టీకి ఫిర్యాదు చేసిన చైనా

గల్పిక

[illegible]

★★★★★

[illegible]

★★★★★

## సముద్రం నేపథ్యంగా "సాగరతీరం" మాసపత్రిక

ఆంధ్రప్రదేశ్ మత్స్యకారుల హక్కుల పరిరక్షణ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.గోవిందయ్య కునెల 20న నెల్లూరు పురమందిర రీడింగ్ రూంలో "సాగరతీరం" మాసపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీరప్రాంత అవశ్యకత, పర్యావరణ పరిరక్షణ మొదలగు విషయాలకు సంబంధించి అందరికీ అవగాహన ఏర్పరిచే సంకల్పంతో "సాగరతీరం" మాసపత్రికను నెల్లూరులో వెలువరిస్తుండటం ఆనందంగా వుందన్నారు. కార్యక్రమంలో కాకాణి రావు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఇతిహాసాలు మనిషికి ధైర్యాన్ని స్థైర్యాన్నిస్తాయి



- మైలవరపు శ్రీనివాసరావు

గురుపూర్ణిమ వేడుకల సందర్భంగా సాయిబాబా మందిరం ఆధ్వర్యంలో నెల్లూరు ట్రంకురోడ్డులోని కోఆపరేటివ్ బ్యాంకు ఆవరణలో "ఇతిహాసం-అంతరార్థం" అంశంపై డాక్టర్ మైలవరపు శ్రీనివాసరావు ఉపన్యసించారు. భారత, రామాయణ ఇతిహాసాలు మనిషికి ధైర్యాన్ని, స్థైర్యాన్ని కలుగజేస్తాయని, పురాణాలను సంపూర్ణంగా అర్థంచేసుకుంటే జీవిత సత్యం అవగతమవుతుందని ఆయన పేర్కొన్నారు. సమాజ పురోగతికి విజ్ఞానశాస్త్రం ఎంత అవసరమో, ఆధ్యాత్మికత కూడా అంతే అవసరమని తెలిపారు. యువతకు, బాలలకు పురాణాలను వివరించాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. కష్టం కలిగితే కుంగిపోకుండా, దాని వెనుక లభించే సుఖాన్ని వెతుకోవాలని పేర్కొన్నారు. మందిరంలో షిరిడీ సాయిబాబాకు మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం జరిగాయి. కార్యక్రమాలలో మందిర చైర్మన్ మన్నెం ఆనంద్‌రెడ్డి పర్యవేక్షించగా పైడిపాటి సుధాకరరావు, దువ్వూరి జయమ్మ, మోహనరావు, కొల్లి శ్యాంసుందరరెడ్డి పాల్గొన్నారు.


శ్రద్ధాంజలి



మా ఇంటి జ్యోతి, నిరంతరం మా హృదయాంతరాలలో
వెలిగే ధ్రువతార, మా అభివృద్ధికి కారకులు, అనురాగంతో
మమ్మల్ని తన గుండెలలో దాచుకున్న ప్రేమమయుడు

మా తండ్రి కీ॥శే॥ మాగుంట రాఘవరెడ్డి గారు

ఆ మహనీయుని 36వ వర్ధంతి సందర్భంగా
వారి పవిత్రాత్మకు మా శ్రద్ధాంజలి.

కుమారులు: మాగుంట సుధాకర్‌రెడ్డి, మాగుంట శ్రీనివాసులురెడ్డి, M.P.,
మనుమడు: మాగుంట విజయారెడ్డి

PDF Compressor Free Version



## మేషం



అశ్విని, భరణి, కృత్తిక 1 పాదము

ఆలోచనలు, వ్యాపకాలు ఎక్కువగా వుంటాయి. పనులందు టెన్షన్ పడుతుంటారు. బంధుమిత్రులను కలుసుకొని ఉత్సాహంగా కొంత సమయం గడుపుతారు. స్థిరాస్తుల లావాదేవీలకు సిద్ధపడతారు. భాగస్వామ్య వ్యాపారాలకు కొత్త వెంచర్లకు అవకాశాలు దొరుకుతాయి. శుభకార్యాలు నిర్ణయం కాగలవు. స్థిరాస్తుల పేర మీద లాభాలుంటాయి. సోదరవర్గానికి మేలు జరుగుతుంది.

## వృషభం



కృత్తిక 2, 3, 4 పాదాలు, రోహిణి, మృగశిర 1, 2 పాదాలు

వృత్తి వ్యాపార రంగాలలో మంచి ఆదాయం ఉంటుంది. కాని కుటుంబ ఖర్చులు, వైద్య ఖర్చులు, అనుకోని ఇతర ఖర్చులు ఎక్కువగా ఉంటాయి. ఉద్యోగులు తమ సహచరులతోను, పత్రికలతోను జాగ్రత్తగా ఉండాలి. ముఖ్య పత్రాలు, వస్తువులు జాగ్రత్త పరుచుకోనండి. స్థిరాస్తుల, పెట్టుబడుల పై లాభాలుంటాయి. ఉద్యోగులకు స్థాన మార్పు, ఉద్యోగార్థులకు చిన్న అవకాశాలు దొరవచ్చు.


## మిథునం



మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు

కుటుంబ, ఆర్థిక సమస్యలు క్రమంగా సమకూరుతాయి. వృత్తి వ్యాపారాలలో అవకాశాలు అభివృద్ధి బాగుండి ఆదాయం పెరుగుతుంది. చేపట్టిన పనులు సమర్థవంతంగా నిర్వహిస్తారు. ఉద్యోగులకు అధికారుల నుండి వత్తిడి నుండి అనుకూలత. ఆరోగ్యం బాగుంటుంది. రావలసిన బాకీలు కొంత లభించడం. పిల్లలు, పెద్దల పట్ల సహకారంలో జాగ్రత్త అవసరం ఉంటుంది.

## కర్కాటకం



పునర్వసు 4 పాదం, పుష్య, ఆశ్లేష

క్రొత్త ఆలోచనలు, పథకాలతో వ్యాపారవృద్ధికి కృషి చేస్తారు. అనవసర ఖర్చులు ఎక్కువగా నుండి రాబడికి సరిపోతుంటుంది. అవసరాలకు బాకీలు చేస్తారు. ఉద్యోగులకు పనిభారం, కోర్టు వ్యవహారాలకు హాజరు కావడం, అధికారుల వల్ల ఇబ్బందులుంటాయి. స్థిరాస్తుల పేర్లపై స్వల్ప లాభాలుంటాయి. ఆరోగ్యంతో కటినంగా ప్రవర్తించకండి. ఉద్యోగార్థులకు అవకాశాలు దొరకవచ్చు.

## సింహం



మఖ, పుబ్బ, ఉత్తర 1 పాదము

వృత్తివ్యాపార పారిశ్రామిక రంగాల వారికి అభివృద్ధి అవకాశం లభించి ఆదాయం పెరుగుతుంది. మీ వ్యాపారాలందు సంస్థలందు పెట్టుబడులు పెట్టే వారు ముందుకు వస్తారు. స్థిరాస్తులు, పేర మీద లాభాలుంటాయి. భూములు, గృహాల వంటివాటి క్రయవిక్రయాలు జరుపుతారు. అనుకున్న పనులు అతి శ్రమమీద సాధిస్తారు. ఆరోగ్యం బాగుంటుంది.

## కన్య



ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1, 2 పాదాలు

ఇంట్లో విభిన్నాభిప్రాయాలు. సమస్యలు రాకుండా చూసుకోవాలి. గృహ, వస్తు వాహన రిపేర్లు చేయిస్తారు. వృత్తి, వ్యాపారాలలో పెరుగుదల ఉండి ఆదాయం బాగుంటుంది. కొత్త సంస్థలందు పెట్టుబడి అవకాశాలు లభిస్తాయి. ఏదో ఒక రూపంలో అదనపు ఖర్చులు తప్పవు. శుభకార్యాలు నిర్ణయం కావడం, దూరప్రయాణాలు ఉంటాయి. పెద్దమీద లాభాలు నిరుత్సాహ పరుస్తాయి.



బ్రహ్మశ్రీ స్వయంపాకుల శ్రీనివాసులు

బాలాజీనగర్, నెల్లూరు

# రాశి - మీ వాసి

తేది. 26.07.2013 నుండి

తేది. 01.08.2013 వరకు

ఈ వారంమున మేష వృషభ రాశులలో చంద్రుడు. మేషంలో కేతువు, మిథునంలో కుజబుధ గురువులు, కర్కాటకంలో రవి, సింహంలో శుక్రుడు, తులలో శనిరాహువులు సంచరిస్తారు.

**పంచాంగము:**

ముహూర్తములు లేవు

**ఆషాఢమాస కృష్ణ పక్ష తిథులు**

| | | | |
|---|---|---|---|
| తేది. 26 | శుక్ర | చతుర్థి | సాయం.4.30వ |
| తేది. 27 | శని | పంచమి | సాయం.3.24వ |
| తేది. 28 | ఆది | షష్ఠి | మం.2.45వ |
| తేది. 29 | సోమ | సప్తమి | మం.2.37వ |
| తేది. 30 | మంగళ | అష్టమి | మం.2.58వ |
| తేది. 31 | బుధ | నవమి | సాయం.3.30వ |
| తేది. 01 | గురు | దశమి | సాయం.5.05వ |

## తుల



చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు

వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉండి ఆదాయము కొద్దిగా పెరుగుతుంది. పార్టనర్‌షిప్ ఒప్పందాలు, కొత్త పెట్టుబడులకు అనుకూల పరిస్థితులుంటాయి. పనులు సరిగా జరుగుతున్నా టెన్షన్ పడటం, విసుగుకోవడం జరుగుతుంటుంది. ఉద్యోగులకు పనిభారం, వత్తిడి ఎక్కువగా ఉంటుంది. అధికారులు విధి నిర్వహణలో మొగమాటానికి పోతే చిక్కుల్లో పడతారు.

## వృశ్చికం



విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ

ఆర్థిక విషయాలలో తొందరపాటు నిర్ణయాలు చేయడం, అనవసర ఖర్చులు పెట్టడం జరుగుతుంది. వ్యాపార పరంగా అవకాశాలు మంచివి చేజారిపోవడం, కొన్ని ముఖ్య విషయాలలో బంధువర్గంతో అభిప్రాయ భేదాలు కలుగవచ్చును. కోర్టు వ్యవహారాలు వాయిదా పడటం జరుగవచ్చును. కుటుంబంలో అరమరికలు తగ్గి ఏకాభిప్రాయులుండవచ్చును.

## ధనుస్సు



మూల, పూర్వాషాఢ, ఉ.షాఢ 1 పాదము

మీ పథకాలు, ప్రణాళికలు సత్ఫలితాలనిస్తాయి. వృత్తి వ్యాపారాలలో అభివృద్ధి ఉండి ఆదాయం పెరుగుతుంది. ప్రభుత్వ అనుమతులందు జాప్యం, ఋణాల మంజూరు కావడం జరుగుతుంది. అధికారులపై ప్రభుత్వ వత్తిడి. స్థానమార్పులుంటాయి. పన్నులు, చెల్లింపులు సకాలంలో చేస్తారు. కోర్టు వ్యవహారాలు, ఆస్తుల క్రయవిక్రయాలు అనుకూలంగా నెరవేరతాయి.

## మకరం



ఉ.షాఢ 2, 3, 4 పాదాలు, శ్రవణ, ధనిష్ఠ 1, 2 పాదాలు

ఆదాయ వ్యయాలను గమనించుకొని నిర్ణయాలు తీసుకోవాలి. వృత్తిపరంగా బాగుంటుంది. వ్యాపార వర్గాలకు ఇబ్బందులుంటాయి. గత వివాదాలు మరల తలెత్తవచ్చును. బంధుమిత్రులకు అనారోగ్య బాధలు, అనుకోని ఖర్చులు పైనబడటంతో ఇబ్బందులు, అవసరాలకు ఋణాలు చేయడం జరుగుతుంది. వస్తు వాహన రిపేర్లుంటాయి.

## కుంభం



ధనిష్ఠ 3, 4 పాదాలు, శతభిష, పూ.భాద్ర 1, 2, 3 పాదాలు

వృత్తి ఉద్యోగ రంగాల వారు బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించడం, మంచి గుర్తింపు పొందడం జరుగుతుంది. వ్యాపార వర్గాలకు ఆదాయం స్వల్పంగా పెరుగుతుంది. వ్యాపారులు, ఉద్యోగులపై అధికారుల దాడులు, వత్తిడి ఉంటుంది. పిల్లల విద్యా వివాహాలపై శ్రద్ధ చూపుతారు. కొత్త గృహోపకరణాలు, విలువైన వస్తువులు కొంటారు.

## మీనం



పూ.భాద్ర 4 పాదం, ఉ.భాద్ర, రేవతి

ఆర్థికంగా బాగుంటుంది. ఆదాయం, వృత్తికరం, స్థిరాస్తులపై ఆదాయముంటుంది. వ్యాపారులతోను, ఇతర విషయాలకోసం పెట్టుబడి అవకాశాలు బాగుంటాయి. విలువైన వస్తువుల కొనుగోలు ఉంటుంది. వస్తు వాహన రిపేర్లుంటాయి. శుభకార్య, వైద్యఖర్చులు పెరుగుతాయి. స్నేహితులతో నిరుత్సాహపరుస్తుంది. ప్రభుత్వ పను పనులు ప్రారంభించే అవకాశాలు అందుకుంటారు.

# నాలుగు నిమిషాలకో రోడ్డు ప్రమాదం

## ఉపరవాణా కమీషనర్ -:-:- మోహన్ -:-:-

దేశవ్యాప్తంగా ప్రతి నాలుగు నిమిషాలకు ఒకరోడ్డు ప్రమాదం జరుగుతున్నట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయని, మానవ తప్పిదాల వల్లే 85శాతం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఉప రవాణా కమీషనర్ మోహన్ అన్నారు. ఆర్టీసీ ప్రమాదరహిత వారోత్సవాల ముగింపు సభ ఆదివారం నెల్లూరులోని ఆర్టీసీ ఒకటవ డిపో గ్యారేజిలో జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా పాల్గొన్న మోహన్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఏడాదికి 15,500మంది, జిల్లాలో 650మంది రోడ్డు ప్రమాదాల్లో మృతిచెందుతున్నారన్నారు. ప్రమాదాలకు ప్రధానకారణం మితిమీరిన వేగమేనని అనేక సంఘటనలు రుజువుచేశాయన్నారు. డ్రైవర్లకు నిర్లక్ష్యం పనికిరాదన్నారు. మద్యం సేవించి, సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ వాహనం నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. నెల్లూరు రూరల్ డిఎస్పీ బాలవెంకటేశ్వరరావు మాట్లాడుతూ



ఉత్తమడ్రైవర్‌ను అభినందిస్తున్న మోహన్

రెండు ప్రపంచ యుద్ధాల్లో మరణించిన వారికంటే రోడ్డుప్రమాదంలో మరణించిన వారి సంఖ్య అధికంగా ఉందన్నారు. సభకు అధ్యక్షత వహించిన ఆర్టీసీ ఆర్ఎం చింతా రవికుమార్ మాట్లాడుతూ అత్యంత ప్రతిభ క్రమశిక్షణగల డ్రైవర్లు సంస్థల్లో ఉన్నారన్నారు. కొందరి నిర్లక్ష్యం అజాగ్రత్తల వల్ల ప్రమాదాలు సంభవించినప్పుడు సంస్థకు చెడ్డపేరు రావడం, ప్రాణనష్టం సంభవించడంతో పాటు కోట్లాది రూపాయలు నష్టపరిహారంగా చెల్లించాల్సిరావడం దురదృష్టకరమన్నారు. ఈ సందర్భంగా ఆర్టీసీలో సుదీర్ఘకాలంగా ప్రమాదరహితంగా వాహనాలు నడుపుతున్న పలువురు డ్రైవర్లను ఘనంగా సత్కరించి, ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందజేసారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ విజిలెన్స్ సెక్యూరిటీ డిఎస్పీ లక్ష్మినరసింహరెడ్డి, డిప్యూటీ సిటిఎం చంద్రశేఖర్, డిప్యూటీ సిఎంఇ ఏవి శేషయ్య, తదితరులు పాల్గొన్నారు.

◉ ఇళ్ళ స్థలాల పేరిట...

# 50లక్షల స్వాహా

నెల్లూరుజిల్లా వెంకటాచలం మండలం చెముడుగుంటలో ఇళ్ల స్థలాలు ఇప్పిస్తామని సొసైటీ మాజీఅధ్యక్షుడు రమణయ్య రూ.50లక్షలు కుంభకోణానికి పాల్పడ్డాడని ప్రభుత్వ డ్రైవర్ల సంఘం నాయకులు ఆరోపించారు. కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ శ్రీకాంత్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మల్లికార్జున, కృష్ణ, సురేష్ విలేకర్లతో మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ వాహనాల డ్రైవర్లసంఘంలో 300మంది సభ్యులు ఉన్నారన్నారు. డ్రైవర్ల సంఘంలోని సభ్యులందరూ కలిసి నివేశన స్థలం కోసం ప్రభుత్వ వాహనాల డ్రైవర్ల ఎంప్లాయిస్ మ్యూచ్‌వల్ ఎయిడెడ్ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీని ఏర్పాటు చేసుకున్నామన్నారు. చెముడుగుంటలోని సర్వేనెం.586లో 9.50ఎకరాలు కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు.

ప్రతి సభ్యునికి పంద చదరపు గజాలు వంతున పంపిణీ చేయాలని ఉత్తర్వుల్లో ఉందన్నారు. సొసైటీ ద్వారా ప్రతిసభ్యుడు రూ.20వేలు నుంచి రూ.22వేల వరకు చెల్లించారన్నారు. సొసైటీ మాజీ అధ్యక్షుడు రమణయ్య ప్రభుత్వ ఉత్తర్వులను తొంగలదీస్తూ తమను మోసం చేశారని ఆరోపించారు. సొసైటీ క్రింద రూ.50లక్షలకు పైగా స్వాహా చేయడం జరిగిందని, దీనిపై విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు.




వధువు కావలెను | పెళ్లి సంబంధాలు | వరుడు కావలెను

1. 1983 నవంబరు 8 జననం. ఎత్తు 5'10". చదువు బి.ఇ(మెకానికల్). వృత్తి వ్యాపారం. ఉన్నతమైనరెడ్డి వ్యాపారకుటుంబం. ఆస్తివిలువ 20కోట్లు. స్వస్థలం నెల్లూరుజిల్లా.
2. 1985 జూలై 19 జననం. ఎత్తు 5'9". చదువు బి.టెక్(కావలి), యం.టెక్(చెన్నై). ఉద్యోగం సాఫ్ట్‌వేర్ ఇంజనీర్(టి.సి.యస్). చెన్నై. జీతం 60,000/-. ఆస్తివాటా 2కోట్లు. ఉన్నతమైనరెడ్డి ఉద్యోగకుటుంబం. స్వస్థలం నెల్లూరుజిల్లా.
3. 1984 జనవరి 15 జననం. ఎత్తు 5'8". చదువు బి.ఇ(కంప్యూటర్స్). ఉద్యోగం సాఫ్ట్‌వేర్ ప్రొఫెషనల్. ఉద్యోగం యునైటెడ్ స్టేట్స్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ట్రాన్స్‌పోర్టేషన్(న్యూయార్క్). జీతం 8,000డాలర్లు. ఉన్నతమైన రెడ్డి ఉద్యోగకుటుంబం. ఆస్తివాటా 75లక్షలు. స్వస్థలం నెల్లూరుజిల్లా.
4. 1986 సెప్టెంబరు 22 జననం. ఎత్తు 5'9". చదువు బి.ఇ. యం.బి.ఏ. పి.హెచ్.డి. ఉద్యోగం అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్, కంపెనీ ఫ్రాన్స్ ఇండియా, చెన్నై. ఆస్తివిలువ 10కోట్లు. ఉన్నతమైన రెడ్డి ఉద్యోగకుటుంబం. స్వస్థలం మద్రాసు.
5. 1984 జూలై 29 జననం. ఎత్తు 5'8". చదువు యం.సి.ఏ. ఉద్యోగం సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ జీతం నెలకు 50,000/-. ఆస్తివిలువ 60లక్షలు. ఉన్నతమైనరెడ్డి రైతుకుటుంబం. స్వస్థలం నెల్లూరుజిల్లా.
6. 1988 ఫిబ్రవరి 25 జననం. ఎత్తు 5'7". చదువు బి.ఇ(కంప్యూటర్స్), యం.బి.ఏ. ఉద్యోగం సిస్టమ్స్ ఇంజనీర్ కంపెనీ "ఐ.బి.యమ్" ఇండియాప్రైవేట్ లిమిటెడ్. బెంగుళూరు. జీతం 50,000/-. ఆస్తివాటా 10కోట్లు. ఉన్నతమైనరెడ్డి వ్యవసాయ కుటుంబం. స్వస్థలం నెల్లూరుజిల్లా.
7. 1988 మే 9 జననం. ఎత్తు 5'4". చదువు బి.ఇ(కంప్యూటర్స్). ఉద్యోగం సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ కంపెనీ ఐ.బి.యం. ఇండియాప్రైవేట్‌లిమిటెడ్. జీతం 60,000/-. ఆస్తివిలువ 2కోట్లు. ఉన్నతమైనరెడ్డి వ్యాపార కుటుంబం. స్వస్థలం చిత్తూరుజిల్లా. ప్రస్తుతం బెంగుళూరు.
8. 1988 జూలై 22 జననం. ఎత్తు 5'3". చదువు బి.ఇ(ఇన్ఫర్మేషన్ సైన్స్). ఉద్యోగం సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ కంపెనీ, వైరో సిస్టమ్ సాఫ్ట్‌టెక్ ప్రైవేట్ లిమిటెడ్. బెంగుళూరు. జీతం 50,000/-. ఉన్నతమైనరెడ్డి వ్యాపారకుటుంబం. ఆస్తివిలువ 11/2కోటి. స్వస్థలం చిత్తూరుజిల్లా. ప్రస్తుతనివాసం బెంగుళూరు.
9. 1988 జూలై 18 జననం. ఎత్తు 5'6". చదువు బి.ఇ(కంప్యూటర్స్). ఉద్యోగం కాగ్నిజెంట్ టెక్నాలజీ సొల్యూషన్స్, మద్రాసు. ఆస్తివిలువ 11/2కోటి. ఉన్నతమైనరెడ్డి వ్యాపారకుటుంబం. స్వస్థలం నెల్లూరుజిల్లా. ప్రస్తుత నివాసం మద్రాసు.
10. 1986 మే 27 జననం. ఎత్తు 5'4". చదువు బి.టెక్(కంప్యూటర్స్). ఉన్నతమైనరెడ్డి వ్యాపారకుటుంబం. ఆస్తివిలువ 1 కోటి. స్వస్థలం నెల్లూరుజిల్లా.

వివరాలకు: కొండూరు మాలకొండయ్యరెడ్డి, 25-9-413, పొగతోటకాలని, అంబేద్కర్ నగర్, నెల్లూరు-4. | 98480 34522 9440639460 | బ్రాంచ్ ఆఫీస్ నెం.4, C/o లాయర్ జాతీయ తెలుగు వారపత్రిక, షాప్ నెం.1 & 2, మెయిన్‌రోడ్డు, మాగుంట లే-అవుట్, నెల్లూరు-3.

PDF Compressor Free Version



## కాలధర్మం

## ఆనం బుర్రారెడ్డి



ఆరడుగుల ఆజానుబాహుడు, అందరికీ ప్రీతి పాత్రుడు వి.ఆర్.కళాశాల విశ్రాంత ఉపాధ్యాయుడు ఆనం సుబ్బరామరెడ్డి(బుర్రారెడ్డి) జూలై 21వ తేదీ తన 88వ యేట కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారంనాడు తుదిశ్వాస విడిచాడు.

బుర్రారెడ్డి అంటే తెలియని వి.ఆర్.కళాశాల విద్యార్థులే వుండరు. ఆయనను చూస్తే విద్యార్థులకు అమితమైన ప్రేమ వుండేది. ఆయన కళాశాలలో పనిచేసేకాలంలో ఎంతోమంది విద్యార్థినీవిద్యార్థులకు వ్యక్తిగతంగా సైతం ఎంతో ఆప్యాయంగా వుండేవాడు. గురువు శిష్యుడు అన్న భావం రానీయకుండా విద్యార్థులతో మిత్రుడిలా వుండేవాడని పేరు.

స్టూడెంట్ యూనియన్లకు కూడా సహకరిస్తూ అప్పట్లో స్కాలర్‌షిప్స్ మరియు హాస్టల్ విభాగాలకు ఇన్‌ఛార్జ్‌గా వ్యవహరించారు. అటు సహఉపాధ్యాయులతోనూ కాలేజీ యాజమాన్యంతోనూ మంచి సంబంధాలు కొనసాగిస్తూనే ఇటు విద్యార్థుల అవసరాలను తీర్చడానికి బుర్రారెడ్డి కృషి చేసేవాడు.

వి.ఆర్.కళాశాల పూర్వ విద్యార్థులు 2012 అక్టోబర్ 22న జరుపుకున్న పూర్వవిద్యార్థుల సమావేశంలో బుర్రారెడ్డిని ఘనంగా సన్మానించారు. తాము చదువుకునే రోజుల్లో తమలోని ప్రతిభను గుర్తించి తమను ప్రోత్సహించడంలో బుర్రారెడ్డి చూపిన చొరవను కూడా వాళ్లు ఆ సందర్భంగా గుర్తుచేసుకున్నారు.

బుర్రారెడ్డికి భార్య, ఇద్దరు కుమార్తెలు వున్నారు. ఆయన ఆనం సోదరులకు అతి దగ్గర బంధువు. ఎంతోమంది మేధావులను తన బోధనతో తీర్చిదిద్దిన బుర్రారెడ్డి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తోంది "లాయర్".

## డాక్టర్ శ్రీధర్‌రావు



అంతర్జాతీయ వెటరన్ క్రీడాకారుడు ప్రముఖ వైద్యుడు డాక్టర్ మండవ శ్రీధర్‌రావు(65) సోమవారం తెల్లవారుజామున నగరంలోని వహాబ్‌పేటలోని ఆయన స్వగృహంలో కన్నుమూసారు. గత కొంత కాలంగా డాక్టర్ శ్రీధర్‌రావు మూత్రపిండ వ్యాధితో చికిత్స పొందుతున్నారు. 38సంవత్సరాలుగా నెల్లూరుజిల్లాలో పేదలకు అతితక్కువ ఫీజుతో వైద్యసేవలందించి ప్రజల అభిమానాన్ని చూరగొన్నారు. శ్రీధర్‌రావు విద్యార్థి దశలో ఫుట్‌బాల్, వెటరన్‌గా టెన్నిస్, బ్యాడ్మింటన్ తదితర క్రీడల్లో జాతీయస్థాయి క్రీడాకారుడిగా ఎనలేని గుర్తింపు పొందారు. నెల్లూరులో, జిల్లాలో, రాష్ట్ర, జాతీయ స్థాయిలో నిర్వహించే ఏ క్రీడోత్సవంలోనైనా పాల్గొని తనవంతు సహాయసహకారాలను అందిస్తూ స్పోర్ట్స్ లవర్‌గా డాక్టర్ శ్రీధర్‌రావు గుర్తింపు పొందారు. జిల్లా, రాష్ట్ర, దేశస్థాయిలో క్రీడ, చలనచిత్ర, రాజకీయరంగాలకు చెందిన ప్రముఖులతో సత్సంబంధాలు కొనసాగించడంతో పాటు, ఆయా కుటుంబాలకు వ్యక్తిగత వైద్యుడిగా ఎంతో పేరుగడించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాల్లోను ఆయన భాగస్వామ్యం వహించేవారు. శ్రీధర్‌రావు ఇద్దరు కుమార్తెలు వివాహానంతరం విదేశాల్లో స్థిరపడ్డారు.

**పలువురు నివాళులు:** డాక్టర్ శ్రీధర్‌రావు మృతదేహాన్ని పలువురు ప్రముఖులు సందర్శించి నివాళులు అర్పించారు. నగరంలోని వహాబ్‌పేటలో ఆయన నివాసంలో రాష్ట్ర ఆర్థికశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి, మాజీఎమ్మెల్యే జె.కె.రెడ్డి, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఆర్.కె.ఎతిరాజ్, మురళీకృష్ణ గ్రూప్ హోటల్స్ ఎండి వీరిశెట్టి హజరత్‌బాబు, వివిధ క్రీడాసంఘాల ప్రతినిధులు పసుపులేటి రామ్మూర్తి, ఎం.రవీంద్రబాబు తదితరులు నివాళులు అర్పించారు. 25వ తేదీ గురువారం ఆయన అంత్యక్రియలు జరిగాయి.

## సిద్ధమవుతున్న నేతలు

(2వ పేజీ తరువాయి)

పార్టీ గుర్తులు లేవు కాబట్టి కాంగ్రెస్, తెలుగుదేశంలు మ్యాచ్‌ఫిక్సింగ్ చేసుకున్నాయి. కాని మున్సిపల్ ఎన్నికల్లో మ్యాచ్‌ఫిక్సింగ్ కుదరదు. పార్టీ గుర్తులుంటాయి కాబట్టి మూడు ప్రధానపార్టీలు కూడా ఖచ్చితంగా అభ్యర్థులను నిలబెట్టాల్సిందే! ఇప్పుడు కాంగ్రెస్, తెలుగుదేశం, వైకాపాలు 54 డివిజన్‌లకు అభ్యర్థులను ఎంపిక చేసే పనిలో వున్నాయి. డివిజన్‌ల రిజర్వేషన్‌లు చాలావరకు అధికారపార్టీకి అనుకూలంగానే వున్నట్లు తెలుస్తుంది. 54డివిజన్‌లలో చాలా డివిజన్‌లకు ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి ముందుగానే అభ్యర్థులను తయారుచేసి పెట్టి వుంటాడు. ఇంకా కొన్ని డివిజన్‌లకు అభ్యర్థుల ఎంపిక జరుగుతోంది. వివేకాగ్యాంగ్‌లో వుండే సీనియర్ నేతలంతా పోటీకి దిగడానికి సిద్ధంగా వున్నారు.

వైయస్సార్ కాంగ్రెస్ తొలిసారిగా మున్సిపల్ బరిలోకి దిగబోతుంది. జగన్ హవా వుంది కాబట్టి ఆ పార్టీ తరపున కార్పొరేటర్లుగా పోటీ చేసేందుకు చాలామంది ఉత్సాహం చూపుతున్నారు. నగర నియోజకవర్గం పరిధిలో అనిల్‌కుమార్ యాదవ్, రూరల్ నియోజకవర్గ పరిధిలో కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అభ్యర్థుల ఎంపికను చూస్తున్నారు. కొన్ని డివిజన్‌లలో టిక్కెట్ల కోసం స్థానిక నాయకుల మధ్య తీవ్ర పోటీ నెలకొన్నట్లు తెలుస్తుంది.

తెలుగుదేశంపార్టీ పరిస్థితే బాగా వెనుకబడి వుంది. పార్టీ టిక్కెట్ల కోసం ఎవరూ ఆసక్త చూపడంలేదు. పోటీకి నిలవడానికి అభ్యర్థులను వెదకాల్సి వస్తుంది.

ఈసారి నగరపాలక సంస్థ ఎన్నికలు రసవత్తరం కానున్నాయి. మూడుప్రధానపార్టీల బలాబలాలను తేల్చే వేదికలుగా ఈ ఎన్నికలు మారనున్నాయి.

# వైభవంగా గురుపూర్ణిమ వేడుకలు



గురుపూర్ణిమ పర్వదిన వేడుకలు నెల్లూరు నగరంలోని అన్ని సాయిబాబ మందిరాల్లో సోమవారం వైభవంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అశేషభక్తజన సందోహంతో సాయిమందిరాలు కిటకిట లాడాయి. సాయినామస్మరణతో మందిరాలు మార్మోగాయి. విద్యుత్ దీపకాంతులతో శోభాయమానంగా వెలుగొందాయి. నెల్లూరు నగరంలోని ట్రంకురోడ్డు గాంధీ నగర్‌లో ఉన్న శ్రీ షిర్డి సాయి మందిరం, చిల్డ్రన్స్‌పార్క్ రోడ్డులోని బాబా మందిరం, బాలాజీనగర్‌లోని అద్దాలమందిరంతో పాటు ఇతర ప్రాంతాల్లో ఉన్న సాయి మందిరాల్లో విశేషపూజా కార్యక్రమాలు నిర్వహించారు.

***గాంధీనగర్‌లో:*** నెల్లూరులోని ట్రంకు రోడ్డు గాంధీనగర్‌లోని సాయిమందిరంలో గురుపౌర్ణమి వేడుకలు కనులపండువగా జరిగాయి. సాయినాథునికి ఉదయం నుండి విశేషపూజలు, ప్రత్యేక క్షీరాభిషేకం నిర్వహించారు. మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు ఆలయ అర్చకుల బృందం నిర్వహించారు. నాలుగు పూటలా షిర్డి హారతులు నిర్వహించారు. సాయిమందిరం అధ్యక్షులు మన్నెం అమరనాథరెడ్డి పర్యవేక్షణలో ఈ కార్యక్రమాలు జరిగాయి.

***సాయిదర్బార్ అద్దాల మందిరంలో:*** నగరంలో బాలాజీనగర్ సాయిదర్బార్ అద్దాల మందిరంలో సద్గురు సాయినాథునికి పవిత్రపావన జలాలతో, గోక్షీరంతో విశేషపూజలు నిర్వహించారు. సాయంత్రం వేదపండితుల ఆధ్వర్యంలో విష్ణుసహస్రనామ పారాయణం, సాయిసచ్చరిత్ర పారాయణాన్ని పఠించారు. రాత్రి బాబావారి ఉత్సవమూర్తిని విశేష పుష్పాలతో నేత్రపర్వంగా అలంకరించారు. ప్రత్యేక పల్లకి ఉత్సవం నిర్వహించారు. షిర్డీ హారతులు, పవళింపుసేవలు వైభవంగా జరిగాయి.

***సాయిసదన్‌లో:*** నెల్లూరులోని చిల్డ్రన్స్ పార్క్ సమీపంలోని సాయిసదన్‌లో గురుపౌర్ణమి ఉత్సవాలు వైభవంగా జరిగాయి. సాయినాథునికి కాకడహారతి, మహన్యాస పూర్వక రుద్రాభిషేకాలు నిర్వహించారు. భక్తులు శ్రీ గురుచరిత్ర అఖండ పారాయణం పఠించారు. రాత్రి సాయినాథుని పల్లకి ఉత్సవం కనులపండువగా జరిగింది. సాయినాథ్ మహరాజ్ సేవకులు శ్రీనివాసులురెడ్డి పర్యవేక్షణలో ఈ కార్యక్రమాలను నిర్వహించారు.

## చీరేస్తాం

(మొదటిపేజీ తరువాయి)

తెలంగాణకు అనుకూలంగానే వుంది. ఆ పార్టీలోని సమైక్యవాదులు కూడా ఇప్పుడు రాష్ట్ర విభజనపై నోరు మెదపడం లేదు. ఈ విషయంలో వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ వాళ్లు కూడా ప్రేక్షకపాత్ర పోషిస్తున్నారు. బీజేపీ, సీపీఐ పార్టీలు సైతం తెలంగాణకే అనుకూలంగా వున్నాయి. ఒక్క సీపీఎం మాత్రమే సమైక్యాంధ్రకు మద్దతుగా వుంది. అయినా ఆ పార్టీని పట్టించుకునేదెవరు?

ఇక సమైక్యాంధ్రను కాపాడుకోగల సత్తా వుండేది ఒక్క సీమాంధ్ర కాంగ్రెస్ నేతలకే! 2009 డిసెంబర్ 9న కేంద్ర హోంమంత్రిగా వున్న పి.చిదంబరం తెలంగాణ ప్రకటన చేసినప్పుడు సీమాంధ్ర ఎమ్మెల్యేలు అప్పటికప్పుడు స్పందించారు. వెనువెంటనే 160మంది దాకా ఎమ్మెల్యేలు స్పీకర్‌కు తమ రాజీనామాలను ఇచ్చేసారు. ఎమ్మెల్యేల రాజీనామా దెబ్బకే ఆరోజు కేంద్రం దిగొచ్చి తెలంగాణ ప్రకటనను వెనక్కి తీసుకుంది.

ఇప్పుడు సమైక్యాంధ్ర విషయంలో సీమాంధ్ర మంత్రులు చొరవచూపిస్తున్నారు. రాష్ట్రాన్ని సమైక్యంగా ఉంచడం కోసం అవసరమైతే తమ పదవులను వదులుకోవడానికి సిద్ధపడుతున్నారు. 24వ తేదీన సీమాంధ్ర మంత్రులంతా మినిస్టర్స్ క్వార్టర్‌లలోని క్లబ్‌హౌస్‌లో సమావేశమయ్యారు. ఆనం రామనారాయణరెడ్డి, రఘువీరారెడ్డి, శత్రుచర్ల విజయరామరాజు, కొండ్రు మురళి, గంటా శ్రీనివాసరావు, బాలరాజు, వట్టి వసంత కుమార్, పితాని సత్యనారాయణ, పి.విశ్వరూప్, పార్థసారధి, కన్నా లక్ష్మీనారాయణ, కాసు కృష్ణారెడ్డి, మానుగుంట మహీధర్‌రెడ్డి, గల్లా అరుణకుమారి, అహ్మదుల్లా, సి.రామచంద్రయ్య, టి.జి.వెంకటేష్, ఏరాసు ప్రతాప్‌రెడ్డి, శైలజానాథ్‌లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ అధిష్టానం తెలంగాణపై నిర్ణయం తీసుకునే వాతావరణం కనిపిస్తున్న నేపథ్యంలో రాష్ట్రాన్ని సమైక్యంగా వుంచే తుదిపోరాటానికి వీరు సమాయత్తమవుతున్నారు. కేంద్రం తెలంగాణ ఇస్తే సీఎంకు ఎగతాళిగా కాకుండా నిర్ణీత ఫార్మాట్‌లో తమ రాజీనామాలను అందజేసి, ఈ విషయంలో తమ సీరియస్‌నెస్ వెల్లడించాలనే నిర్ణయానికి వచ్చారు. వీళ్లేకాకుండా సీమాంధ్రకు చెందిన కేంద్రమంత్రులు, ఎంపీలమీద కూడా ఒత్తిడితెచ్చి రాజీనామాలు చేయించేలా ప్రణాళిక రచించారు. తెలంగాణపై సానుకూల నిర్ణయం వస్తే గతంలోకంటే ఘనంగా ఉద్యోగసంఘాలు, ప్రజాసంఘాలు, విద్యార్థి సంఘాలను చైతన్య వంతం చేసి సమైక్యాంధ్ర ఉద్యమజ్వాలను ఉవ్వెత్తున రగిలించాలనే పంతంతో మంత్రులున్నారు. కాగా వైయస్సార్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు 16మంది రాజీనామాలు చేసేసి సమైక్యాంధ్ర సెగను రగిలించారు. వీరిలో బాటలో సీమాంధ్ర ఎమ్మెల్యేలు మరికొంతమంది నడిచే అవకాశముంది.

విభజన విషయంలో మంత్రులంతా ఏకతాటిపైకి చేరి రాజీనామా హెచ్చరికలు జారీ చేయడం ప్రకంపనలు సృష్టిస్తుంది. తెలంగాణపై తాడోపేడో తేల్చాలనుకుంటున్న కాంగ్రెస్ అధిష్టానం ఆలోచనలకు సీమాంధ్ర మంత్రుల హెచ్చరిక ముకుతాడు వేయగలదు.

## తగ్గుతున్న రక్తదానం

(2వ పేజీ తరువాయి)

ప్రతిరోజూ పదిమందికి పైగా బాధితులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తీసుకొస్తుంటారు. వీరిలో చాలామంది సకాలంలో రక్తం అందక ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు కోకొల్లలు, రెడ్‌క్రాస్, ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తం అందకపోవడంతో బాధితులు ప్రైవేటు కేంద్రాలపై ఆధారపడాల్సి వస్తోంది. గత సంవత్సరం నెల్లూరులోని ప్రభుత్వ ఆసుపత్రి రక్తనిధి కేంద్రం నుంచి వందల యూనిట్ల రక్తం ప్యాకెట్లు బయటకు తరలిపోయాయి. ఇద్దరు వ్యక్తులు నగరంలోని మినీబైపాస్ ప్రాంతంలో రక్తపు యూనిట్ల ప్యాకెట్లు తీసుకెళుతూ పట్టుబడ్డారు. వీరి నుంచి భారీగా ప్యాకెట్లు స్వాధీనం చేసుకుని అరెస్టు చేశారు. ఈ విచారణలో వైద్యుల హస్తం ఉన్నట్లు వెల్లడవడంతో అధికారులు విచారణకు ఆదేశించారు. ఈ తర్వాత కేసు నీరుకారింది. రక్తనిధి కేంద్రంపై పర్యవేక్షణ కరువవడం, ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడంతో ఇలాంటి సంఘటనలు జరుగుతూనే ఉంటాయి. సకాలంలో రక్తం అందక బాధితులు మరణిస్తూనే ఉంటారు.

## ఏది నిజం

(మొదటిపేజీ తరువాయి)

వైయస్సార్‌కాంగ్రెస్‌పార్టీకి 2433 స్థానాలు వచ్చి అగ్రస్థానంలో నిలిచింది. వీరి లెక్క ప్రకారం కాంగ్రెస్‌కు 2161 స్థానాలు, తెలుగుదేశంకు 2023స్థానాలు వచ్చాయి. ఇక 'ఈనాడు' తెలుగుదేశం కరపత్రం. దీని లెక్కల ప్రకారం చూస్తే తెలుగుదేశంకు 1740స్థానాలు, కాంగ్రెస్‌కు 1546 స్థానాలు, వైయస్సార్ కాంగ్రెస్‌కు 1186 స్థానాలు మాత్రమే వచ్చాయి. ఈనాడు లెక్కల ప్రకారం తెలుగుదేశం అగ్రస్థానంలో వున్నట్లు లెక్క. ఇక నిద్రలేచింది మొదలు చంద్రబాబు దగ్గినా, తుమ్మినా అదో సంచలనమన్నట్లు వ్రాసే ఆంధ్రజ్యోతి లెక్కలు చూస్తే తెలుగుదేశానికే పెద్దపీట వేసింది. ఆ పార్టీకి 1769, కాంగ్రెస్‌కు 1568, వైకాపాకు 1227 స్థానాలు వచ్చినట్లు వ్రాసారు. ఈ రెండు తెలుగుదేశం అనుకూల పత్రికలు కాబట్టి ఇంచుమించుగా ఒకే రకంగా లెక్కలు చెప్పాయి.

ఇలా ఒక్కో పత్రిక ఒక్కో విధంగా ఫలితాలు ఇవ్వడం చూస్తుంటే వీళ్ల రాజకీయ ఆరాటం అర్థమవుతుంది. ప్రజలకు నిజాలను చెప్పాలనే దానికంటే తమ పార్టీకి ప్రయోజనం కలిగించే విధంగా వార్తలు వ్రాయడమే వీరి యిజంగా, నైజంగా, జర్నలిజంగా మారిపోయింది.



# క్రేజ్‌లోనే కాదు... క్యాష్‌లోనూ నెం.1

దక్షిణ భారతదేశ చలనచిత్ర పరిశ్రమలో అత్యధిక పారితోషికం తీసుకుంటున్న హీరోల్లో సూపర్‌స్టార్ రజనీకాంత్‌ది మొదటి స్థానమైతే, పవర్‌స్టార్ పవన్ కల్యాణ్‌ది రెండో స్థానం. అయితే ఇప్పుడు ఈ ఇద్దరినీ ప్రిన్స్ మహేష్‌బాబు దాటే సంకేతాలు కనిపిస్తున్నాయి. యు టి.వి మోషన్ పిక్చర్స్ సంస్థ తెలుగులో త్వరలో నిర్మించబోయే ఓ భారీ చిత్రానికి మహేష్‌తో 20కోట్లకు ఒప్పందం కుదుర్చుకుందని సమాచారం. ఇదే నిజమైతే క్రేజ్‌లోనే కాకుండా రెమ్యూనరేషన్‌లోనూ మహేష్ బాబు అగ్రస్థానంలో నిలుస్తాడు. ప్రస్తుతం ఆయన '1' సినిమాలో నటిస్తున్నాడు. ఆ సినిమా తర్వాత ఈ భారీ సినిమా మొదలుకానుంది.

## మూ 'వీ' క్షణం



# ట్రెండ్ ఫాలో అవ్వడు... సెట్ చేస్తాడంతే!

పవన్ కల్యాణ్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'అత్తారింటికి దారేది' సినిమా ఆడియో ఫంక్షన్ ఇటీవల జరిగింది. అయితే దీనికి తన మెగా కుటుంబసభ్యులను ఆయన గెస్టులుగా పిలవలేదు. ఈ సినిమాలో నటించిన వారినే చీఫ్ గెస్టులుగా భావించి వారిచేతనే ఆడియో రిలీజ్ చేయించి తాను ట్రెండ్‌ను ఫాలోకానని, ట్రెండ్‌ను సెట్ చేస్తానని చెప్పకనే చెప్పాడు పవర్‌స్టార్.



# బాలారిష్టాల జంజీర్

రామ్‌చరణ్ హీరోగా నటిస్తున్న 'జంజీర్' ఏదో రూపంలో నిత్యం వార్తల్లో నానుతుంది. ఈ సినిమా పలు వివాదాలకు కేంద్రమైంది. ప్రియాంకచోప్రా గ్లామర్ డాల్‌గా, సంజయ్‌దత్ విలన్‌గా నటించడం ఈ సినిమా ప్రత్యేకత. ఇప్పుడు సాంకేతిక పరంగా కూడా అనేక మార్పులు చేస్తున్నారు. అయితే సినిమా ఎప్పుడు విడుదల అనేదానిమీద గ్యారంటీ ఇవ్వలేకపోతున్నారు.



'నచ్చావులే', 'స్నేహితుడా' లాంటి సినిమాల్లో హీరోయిన్‌గా నటించిన తెలుగుపిల్ల మాధవికి తెలుగుతెర ఆశ్రయం కల్పించడం లేదు. సినిమా ఛాన్స్‌లు లేక షాప్ ఓపెనింగ్‌లకు, ప్రైవేట్‌షోలకు హాజరవుతూ తనకు తానే పబ్లిసిటీ ఇచ్చుకుంటుంది. తెలుగమ్మాయి, ముద్దుగా బొద్దుగా వుంటుంది, బాగా నటిస్తుంది. అయినా పొరిగింటి పుల్లకూర రుచి అన్నట్లు మన దర్శకనిర్మాతలు ఈ అమ్మాయిని గురించి పట్టించుకోవడం లేదు.

# మాధవికి సినిమా కష్టాలు



# మంజుల ఇక లేరు

అలనాటి అందాలనటి మంజుల ఈ నెల 23వ తేదీ ఉదయం 11 గంటలకు తీవ్ర అనారోగ్యంతో చెన్నైలో కన్నుమూసారు. ఎంజీఆర్, ఎన్టీఆర్, అక్కినేని, కృష్ణ, శోభన్‌బాబు, జెమినీ గణేషన్ వంటి అగ్రహీరోలతో ఆమె నటించారు.

# కాంబినేషన్ ఇరగదీస్తుందా?



కామెడీ కింగ్ 'అల్లరి' నరేష్, 'ఈగ' నానీలను త్వరలో మనం ఒకే సినిమాలో తెరపై చూసే అవకాశం వుంది. ఇద్దరూ విభిన్నమైన నటులు. దర్శకుడు సముద్రఖని వీరిద్దరినీ పెట్టి ఓ సినిమాకు ప్లాన్‌చేసారు. దీనికి సంబంధించి కథ కూడా పూర్తయ్యింది. నరేష్ రవిబాబు సినిమాతో, నాని 'జెండాపై కపిరాజు'తో బిజీగా వున్నారు. వీటి తర్వాత వీరిద్దరూ కలిసి నటించే సినిమా రాబోతుంది.

# గూడూరు డివిజన్ వార్తలు



## భక్తిశ్రద్ధలతో గురుపౌర్ణమి వేడుకలు

గూడూరులోని శ్రీ షిరిడీ సాయిబాబా ఆలయంలో గురుపౌర్ణమిని పురస్కరించుకొని సోమవారం గురుపౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని బాబాకు ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈనెల 15 నుండి ఆలయంలో అఖండ నామసప్తాహ పారాయణం సోమవారంతో ముగిసింది. ఈ సందర్భంగా పుణ్యపూజ, శ్రీ గురుచరిత్ర, హోమం, సాయిసత్యవ్రతం, అభిషేకం, మధ్యాహ్నం భారీ అన్నదానం, సాయంత్రం సత్సంగం, భజన, రాత్రి బాబాకు పల్లకీసేవ నిర్వహించారు. బాబాను పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయాన్ని రంగురంగుల విద్యుద్దీపాలతో శోభాయమానంగా తీర్చిదిద్దారు.

## విద్యార్థులకు ఉచిత వైద్యశిబిరం

గూడూరు వెస్ట్ రోటరీక్లబ్, ఎస్‌వి రత్నం చారిటబుల్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం రెండో పట్టణంలోని ఎస్సీ వసతి గృహంలోని విద్యార్థులకు దంత, కంటి, చర్మ, గైనిక్, జనరల్ విభాగాల్లో 330 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులను ఉచితంగా అందజేసారు. ఈ వైద్య శిబిరంలో నెల్లూరు అరవింద్ హాస్పిటల్ డాక్టర్లు ఎం.వెంకట్, ఇ.కళ్యాణి, చంద్రహాస్, హెప్సిబా, మంజు, ఉష తదితర వైద్యులు రోగులకు పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు విద్యాసాగర్‌రావు, వాసూగౌడ్, ఎస్‌వి. రత్నం చారిటీస్ మేనేజింగ్ ట్రస్టీ శ్రీకంఠి రామ్మోహన్‌రావు, ఎన్.ఎస్.రెడ్డి, దువ్వూరు రవీంద్రనాథ్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, నాసిన నాగులు, బి.సి. వెల్ఫేర్ అధికారి టి.వెంకటేశ్వరరావు, చిరంజీవి, చంద్రశేఖర్ పాల్గొన్నారు.



## నరకకూపంగా మారిన అడవికాలనీ రోడ్డు

గూడూరు నుండి తిరుపతి, చెన్నై పోవు రైల్వే గేటుకు మధ్యలో ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేస్తున్నారు. రైల్వేగేటు నుండి అడవికాలనీకి పోవు రోడ్డులో నెల్‌క్యాస్ట్ ఫ్యాక్టరీ ఉద్యోగులు, అడవికాలనీ, చవట పాలెం, దీవిపాళెం ప్రజలు ఈ దారినే పోవలసివున్నది. రైల్వేగేటు నుండి అడవికాలనీ వరకు వున్న రోడ్డు వర్షంపడితే నరక కూపంగా తయారవుతుంది. ఆ బురద గుంటల్లో అడవి కాలనీ, చవట పాళెం ప్రజలు మరియు నెల్‌క్యాస్ట్ ఫ్యాక్టరీలో పనిచేసే కార్మికులు ఆ బురద గుంటల్లో పడి తీవ్ర ప్రమాదాలకు గురవుతున్నారు. బురదగుంటలుగా వున్న ఈ రోడ్డుకు ఆర్అండ్‌బి అధికారులు వెంటనే మరమ్మత్తులుచేసి తరువాత ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టవలసినదిగా దీవిపాళెం పంచాయతి ప్రజలు కోరుతున్నారు.




బురదగుంటలుగా అడవికాలనీరోడ్డు

## రిమాండ్ ఖైదీ మృతి

గూడూరు సబ్‌జైలులో ఎర్రచందనం కేసులో అరెస్ట్ అయివున్న రిమాండ్ ఖైదీ అనారోగ్యంతో ఆదివారం మృతిచెందాడు. గూడూరు సబ్‌జైలర్ అస్లాం, ఒకటవ పట్టణ ఎస్సై షరీఫ్ కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. ఈనెల 10వ తేదిన జిల్లాలోని కలువాయి మండలం దాచూరు గ్రామానికి చెందిన దారా ఓబయ్య (35)కు ఎర్రచందనం స్మగ్లర్లతో సంబంధాలు ఉన్నాయని అరెస్ట్‌చేసి రిమాండ్‌కు పంపారు. మృతుని సోదరుడు కథనం మేరకు ఓబయ్య నాలుగు సంవత్సరాలుగా దాచూరు కమ్మపాలెం చెక్‌పోస్టులో కాంట్రాక్టు సిబ్బందిగా పనిచేస్తున్నాడు. ఈనెల 8న ఎర్రచందనం వాహనం స్వాధీనం చేసుకున్న సంఘటనలో నిందితులు దాచూరు కమ్మపాలెం చెక్‌పోస్టులో ఉన్న సిబ్బంది పేరుచెప్పారు. దీంతో పోలీసులు చెక్‌పోస్టు తాత్కాలిక ఉద్యోగిగా పనిచేస్తున్న ఓబయ్యను అదుపులోకి తీసుకున్నారు. అప్పటి నుంచి తన సోదరుడిని చిత్రహింసలు పెట్టారని మృతుడి సోదరుడు ఆరోపించారు. తమ సోదరునికి అనారోగ్యం లేదని కేవలం పోలీసుల చిత్రహింసలవల్లే మృతి చెందాడని ఆరోపించారు. ఈనెల 8న అదుపులోకి తీసుకొన్న తమ సోదరుడిని 10న గూడూరు కోర్టుకు హాజరుపరచగా వారు రిమాండ్ విధించారని చెప్పాడు. ఈనేపథ్యంలో ఈనెల 19న ఒకేసారి అనారోగ్యంగా ఉందని ఆసుపత్రికి తరలించారని చెప్పాడు. ఆదివారం ఉదయం 7.30గంటల ప్రాంతంలో ఓబయ్య అనారోగ్యంతో ఉండగా ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్టు జైలు అధికారులు చెబుతున్నారని వాపోయాడు.

అయితే తమ సోదరుడు పోలీసులు, అటవీశాఖ అధికారుల చిత్రహింసల వల్లే మృతి చెందాడని, దీనిపై సమగ్ర విచారణ నిర్వహిస్తే నిజాలు వెలుగులోకి వస్తాయని మృతుని సోదరుడు తెలిపాడు. కాగా ఓబయ్య మృతిపై సమగ్ర విచారణ నిర్వహించనున్నట్లు గూడూరు ఇన్‌చార్జి ఆర్డీఓ మాధవీలత తెలిపారు. అతను అనారోగ్య కారణంగానే మృతి చెందాడని వైద్యులు తెలిపారని ఆమె పేర్కొన్నారు. ఆమె ఆదివారం సాయంత్రం గూడూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న మృతదేహాన్ని పరిశీలించి బంధువులతో చర్చించారు. అరెస్ట్ అయిన వ్యక్తి అనారోగ్యంతో బాధపడుతున్నాడని రిమాండ్‌లో ఉన్నప్పటికీ అతనికి వైద్యసేవలు జైలు సిబ్బంది అందిస్తున్నారని మాధవీలత వివరించారు. ఓబయ్య అనారోగ్యంతో బాధపడుతుండగా అతనికి అన్ని రకాల వైద్యసేవలు అందించినట్లు ఆసుపత్రి వైద్యులు తెలియజేశారని గూడూరు సబ్‌జైలు సూపరింటెండెంట్ అస్లాం వెల్లడించారు.

## అమ్మ ఫర్నీచర్ వారిచే
# అంతర్జాతీయ ఫర్నిచర్ ప్రదర్శన


ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డితో గడ్డం సుధాకర్‌రెడ్డి, సుజన్, సుమన్

నెల్లూరు ఫర్నిచర్ రంగంలో విశిష్టస్థానాన్ని పొందిన "అమ్మ ఫర్నిచర్‌మాల్" ఆధ్వర్యంలో "ఇంటర్నేషనల్ ఫర్నిచర్ ఎక్స్‌పో-2013" జూలై 24వ తేదీ బుధవారం మినీబైపాస్‌రోడ్డులోని జి.పి.ఆర్. గ్రాండ్ కల్యాణ మండపంలో ప్రారంభమయ్యింది. ఈ ఎక్స్‌పోను నెల్లూరునగర శాసనసభ్యుడు ముంగమూరు శ్రీధర్‌కృష్ణారెడ్డి ప్రారంభించారు.

అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో వుండేలా ఫర్నిచర్‌లో ప్రసిద్ధిగాంచిన వివిధ దేశాల నుండి ఫర్నిచర్‌ను తెప్పించి ఈ ప్రదర్శనలో వుంచారు. ముఖ్యంగా మహానగరాలకే పరిమితమౌతున్న ఆధునిక డిజైన్‌లతో పాటు మాడరన్ లివింగ్‌కి అవసరమైన ఫర్నిచర్ ఇక్కడ లభించేలా సంస్థ సారథులు గడ్డం సుధాకర్‌రెడ్డి, సుజన్, సుమన్‌లు ఏర్పాటుచేశారు. భారీడిస్కౌంట్లతో అతితక్కువ ధరలకి ఎక్కువ నాణ్యతకలిగిన గృహ ఫర్నిచర్‌ను అందించడం కోసమే గత పది సంవత్సరాలుగా "అమ్మ ఫర్నిచర్‌మాల్" సారథ్యంలో ఈ ప్రదర్శనను ప్రతియేటా నిర్వహిస్తూ వస్తున్నారు. జూలై 24 నుండి 31వ తేదీ వరకూ ఈ ప్రదర్శన జరుగుతుంది. ఈ ప్రదర్శన సమయంలో కొనుగోలుచేసిన వారి కోసం లక్కీడిప్ ద్వారా ఒక స్కూటర్‌ని కూడా నిర్వాహకులు అందిస్తున్నారు. సులభవాయిదాల పద్ధతిలో కొనుగోలు చేసుకోవడానికి అవసరమైన రుణసదుపాయాన్ని కూడా కల్పించారు. సంస్థ నిర్వాహకులకు "లాయర్" అభినందనలు.

## ముగిసిన తొలిపోరు...
# పల్లెల్లో పెరిగిన జోరు

గ్రామసీమలు వేడెక్కి వున్నాయి. అసలైన రాజకీయాలు ఎలా వుంటాయో, ఎన్నికలలో అసలు టెన్షన్ ఎలా వుంటుందో ఇప్పుడు చూస్తున్నాము. 2009 అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఎలాంటి ఎన్నికలు లేవు. దీంతో గ్రామాలలో రాజకీయంగా సందడే లేకుండా పోయింది. సొసైటీ ఎన్నికలు జరిగినా వాటి ప్రభావం అంతంతమాత్రమే. దాదాపు 8ఏళ్ల తర్వాత గ్రామాలలో స్థానిక సంస్థలకు ఎన్నికలు జరుగుతుండడంతో గ్రామాలలో రాజకీయ వాతావరణం కోలాహలంగా మారింది.

జిల్లాలో 931 పంచాయితీలకు 3 విడతలుగా ఎన్నికలు జరుగుతున్నాయి. ఆత్మకూరు, కావలి డివిజన్‌లలో తొలివిడత ఎన్నికలు పూర్తై కాంగ్రెస్, వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీలు నువ్వా నేనా అన్నట్లుగా సీట్లు సాధించాయి. ప్రతిపక్ష తెలుగుదేశం కూడా సరైన నాయకత్వం లేనప్పటికీ గౌరవప్రదమైన సంఖ్యలో పంచాయితీలను దక్కించుకుంది. ఇక రెండవవిడత 27వ తేదీ నెల్లూరు రెవెన్యూ డివిజన్‌లో, 3వ విడత ఎన్నికలు 31వ తేదీ గూడూరు, నాయుడుపేట డివిజన్‌లోనూ జరగను న్నాయి. తొలివిడత ఎన్నికలు ప్రశాంతంగానే ముగిసాయి. రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించారు. రెండు, మూడు దశల ఎన్నికలకు అధికార యంత్రాంగం సిద్ధంగా వుంది.



ఇవి పార్టీ రహిత ఎన్నికలైనప్పటికి ఇంతవరకు గ్రామాలలో ప్రధానంగా కాంగ్రెస్ మద్దతుదారులు, తెలుగుదేశం మద్దతుదారుల మధ్య ప్రధానంగా పోటీ జరుగుతూ వచ్చింది. అక్కడక్కడా బీజేపీ, సీపీఎం, సీపీఐ పార్టీల ఉనికి కనిపించేది. కాని వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ ఆవిర్భావంతో ఇప్పుడు ప్రతి గ్రామంలోనూ మూడు పార్టీలయ్యాయి. దీంతో ఎక్కువ పంచాయితీలలో త్రిముఖ పోటీకి రంగం సిద్ధం కాగా, కొన్ని పంచాయితీలు ఏకగ్రీవమయ్యాయి. మరికొన్ని పంచాయితీలలో మ్యాచ్ ఫిక్సింగ్ కుదిరి కాంగ్రెస్, తెలుగు దేశం వర్గాలు ఉమ్మడి అభ్యర్థిని నిలబెట్టి వైకాపాను ఢీకొంటున్నాయి.

పంచాయితీ ఎన్నికలలో అత్యధిక స్థానాలను కైవసం చేసుకోవడం ద్వారా అసెంబ్లీ ఎన్నికలకు ఉత్సాహంగా పోవాలనే ఆలోచనతో వైయస్సార్ కాంగ్రెస్ నాయకులున్నారు. కాగా ఎక్కువ పంచాయితీలను గెలుచుకుని తమ పట్టును నిలబెట్టుకునే ప్రయత్నంలో అధికార కాంగ్రెస్ నాయకులున్నారు. తెలుగుదేశం వర్గాలలో మాత్రం అంత ఉత్సాహం కనిపించడం లేదు.

పంచాయితీ ఎన్నికలు నియోజక వర్గాల ఎమ్మెల్యేలకు, ఆయా పార్టీల ఇన్‌ఛార్జ్‌లకు మాత్రం తలనొప్పిగా మారాయి. ఈసారి రిజర్వేషన్‌లు ఎక్కువయ్యాయి. చాలాచోట్ల ఎమ్మెల్యేలు, నియోజకవర్గాల ఇన్‌ఛార్జ్‌లు అభ్యర్థులను వెదికి నెలబెట్టాల్సి వచ్చింది. వారి ఖర్చును కూడా వీరే భరించాల్సి వస్తుంది. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో టిక్కెట్లను ఆశిస్తున్న నాయకులకు జేబు తుప్పు బాగానే వదులుతుంది. ప్రతి నాయకుడు తన నియోజకవర్గ పరిధిలో పంచాయితీల అభ్యర్థులకు ఖర్చులకు ఉంచుకోమని ఎంతోకొంత ముట్టజెప్పాల్సి వస్తుంది. కాస్త సౌండ్ పార్టీ నాయకులకైతే చేతి చమురు బాగానే వదులుతున్నట్లు తెలుస్తుంది.

మొత్తానికి స్థానిక సంగ్రామం భలే రంజుగా వుంది. గ్రామాలన్నీ మద్యం ప్రవాహంలో మునిగి తేలుతున్నాయి. తొలివిడత ఫలితాల ప్రభావం నెల్లూరు, గూడూరు, నాయుడుపేట డివిజన్‌లలో జరిగే ఎన్నికలపై పడే అవకాశముంది.

# దేశమంతా మోడీ వైపే - యం.వెంకయ్యనాయుడు



దేశమంతా నరేంద్రమోడీ నాయకత్వాన్ని కోరుకుంటుందని బీజేపీ జాతీయ నాయకులు యం.వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. 25వ తేదీ గురువారం నెల్లూరులోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ పాలనా సామర్థ్యంపై ప్రజలకు విశ్వాసం వుంది. కులమతాలకు అతీతంగా ఆయన దేశాన్ని అభివృద్ధి చేయగలడని అన్నారు. ప్రస్తుతం దేశంలో ఎన్నికల వాతావరణం నెలకొంది. మా ప్రత్యర్థి పార్టీలకు మోడీ ఫీవర్ పట్టుకుంది. కాంగ్రెస్, వామపక్ష మేధావులు, కుహనా లౌకికవాదులు మోడీని విమర్శించడమే పనిగా పెట్టుకున్నారు. వీళ్లెంత విషప్రచారం చేసినా ప్రజలు నమ్మరు.

కేంద్రంలో వున్న యూపీఏ ప్రభుత్వం ప్రజావిశ్వాసం కోల్పోయింది. ఈ ప్రభుత్వాన్ని గద్దెదించి తమ తమ భారం వదిలించుకోవడానికి ప్రజలు ఎదురుచూస్తున్నారు. కాంగ్రెస్ ఇక ఎన్ని మేజిక్కులు గిమ్మిక్కులు చేసినా అధికారం కోల్పోవడం ఖాయం. నరేంద్ర మోడీ నాయకత్వంలో గుజరాత్‌లో జరిగిన అభివృద్ధిని ప్రపంచంలో పలు దేశాలు ప్రశంసిస్తున్నాయి. గుజరాత్ అల్లర్లను బూచిగా చూపి ఉగ్రవాద చర్యలను కూడా కాంగ్రెస్ నాయకులు సమర్థిస్తూ దేశ ద్రోహానికి పాల్పడుతున్నారు. ఇండియన్ ముజాహిద్దీన్ వంటి ఉగ్రవాద సంస్థలను కూడా సమర్థిస్తున్నారు. ఓట్ల కోసం కాంగ్రెస్‌పార్టీ ఎంతటి నీచానికైనా ఒడిగడుతుందనే దానికి ఇదే నిదర్శనం. బీజేపీ ఎన్నికలకు అన్ని విధాలుగా సిద్ధమైంది. అందుకు అవసరమైన కమిటీల ఏర్పాటు కూడా పూర్తయ్యింది. నాకు 'మాస్' ప్రచారకమిటీ బాధ్యతలు అప్పగించారు. దేశవ్యాప్తంగా బహిరంగ సభలు, ర్యాలీలతో ప్రజలలో చైతన్యం నింపుతాం. దక్షిణభారత దేశంలో పొత్తుల విషయం గురించి ఇంకా ఆలోచించలేదు. రాష్ట్రంలో బీజేపీని బలోపేతం చేసే దిశగా ఆగస్టు 18న హైదరాబాద్‌లో 'నవభారత యువభేరి' నిర్వహిస్తున్నాం. ఈ సభలో నరేంద్రమోడీ పాల్గొని ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తారని వెంకయ్యనాయుడు చెప్పారు.

రాష్ట్రంలో పంచాయితీ ఎన్నికలు జరిగిన తీరుపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేసారు. మద్యం, డబ్బు ఈ ఎన్నికలలో ప్రధానపాత్ర పోషించడం ప్రజాస్వామ్య వ్యవస్థకే సిగ్గుచేటన్నారు.

ఈ సమావేశంలో బీజేపీ నాయకులు సన్నపరెడ్డి సురేష్‌రెడ్డి, కర్నాటి ఆంజనేయరెడ్డి, సురేంద్రరెడ్డి, మిడతల రమేష్, వరదయ్య, కందుకూరి సత్యనారాయణ, చక్రధర్, ఎం.ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.




Edited, Published, Printed & owned by THUNGA SIVAPRABHATH REDDY, Plot no:1&2, Main Road, Magunta Layout, NELLORE-524003. Printed & Published at Roopa Graphics, Plot no:1&2, Main Road, Magunta Layout, NELLORE-524003. Ph:2323485. Editor-THUNGA SIVAPRABHATH REDDY, Executive Editor-G.SREENIVASULU REDDY.